సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 8 మార్చి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 134

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం


శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహళ త్రయోదశి రా.8.15, శ్రవణం ఉ.8.34 వర్జ్యం మ.12.20 నుంచి 1.50 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.35 నుంచి 9.23 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.20 వరకు

## ఆర్టికల్ 370పై కాంగ్రెస్

# తప్పుదోవ పట్టిస్తోంది


- 370 రద్దుతో హిమాలయం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోంది
- అభివృద్ధిలో జమ్మూ-కశ్మీర్ సరికొత్త శిఖరాలను తాకుతోంది
- రూ.6,400 కోట్ల విలువైన 53 ప్రాజెక్టులు జాతికి అంకితం
- అన్ని రికార్డులు బ్రేక్ చేసి పర్యాటక రంగం దూసుకుపోతోంది
- నెక్స్ట్ మిషన్ వెడ్ ఇన్ ఇండియా
- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూ-కశ్మీర్ స్వేచ్ఛగా ఊపి రి పీల్చుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తద్వా రా అభివృద్ధిలో ఈ ప్రాంతం సరికొత్త శిఖరాలను తాకుతోందని చెప్పా రు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం తొలిసారి కశ్మీర్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. బక్షీ స్టేడియంలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఒక్క జమ్మూ-కశ్మీర్నే కాదు, యావత్ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఈ ప్రాంతా న్ని దేశానికి కిరీటంగా అభివర్ణిస్తూ.. రైతుల సాధికారత, పర్యటక అవ కాశాలు వికసిత జమ్మూ-కశ్మీర్ నిర్మాణానికి బాటలు వేస్తాయని తెలి పారు. ఈ సందర్భంగా స్థానికులకు ముందస్తుగా మహాశివరాత్రి, రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. మోదీ పర్యటనను పురస్క రించుకుని కశ్మీర్ లోయలో ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించారు. స్థానికం గా భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు.. వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దు తరవాత తొలిసారి జమ్ముకశ్మీర్లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ మొత్తం 53 ప్రాజెక్టకు ప్రారంభించారు.




6లో

# దేనికైనా సిద్ధమే



6లో

- సవాళ్లు ఏ రూపంలో ఎదురైనా దీటుగా ఎదుర్కొంటాం
- భారత్ సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్



5లో

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

సెన్సెక్స్ 33 పాయింట్లు, నిఫ్టీ 19 పాయింట్లు చొప్పున లాభం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అక్క చెల్లెమ్మల


# సాధికారతే లక్ష్యం

- 27 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత
- ఒక్కో మహిళ ఖాతాలో రూ.18,750 చొప్పున నగదు
- అక్కచెల్లెమ్మల పేరిట 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలిచ్చాం
- దత్తపుత్రుడు వివాహ వ్యవస్థకే కళంకం
- అనకాపల్లి జిల్లా పిసినికాడ వద్ద చేయూత నిధుల విడుదల



2లో

## అంతా ఇంతే!




నిధులు రావని భయపడినట్టున్నారు సారు

## ఐదుగురు రెడ్డి నేతల

# కబంధ హస్తాల్లో సీమ

- ఇరుక్కుపోయిందంటూ జనసేనాని వ్యాఖ్యలు
- చిత్తూరు ఎమ్మెల్యే చేరిక కార్యక్రమంలో పవన్ కీలక వ్యాఖ్యలు
- రౌడీయిజం చేస్తామంటే.. కాళ్లకు కాళ్లు.. కీళ్లకు కీళ్లు విరగ్గొడతా
- లేఖలు రాసిన వాళ్లు.. సలహాలు ఇచ్చిన వాళ్లు వైసీపీలో చేరిపోయారు
- వైసీపీ అవమానించిందని ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆగ్రహం



2లో


SRISAILA DEVASTHANAM

# శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

## ఆహ్వానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

దర్శించండి తరించండి



### ముఖ్య కార్యక్రమాలు

| | | |
|---|---|---|
| 08.03.2024 | సాయంత్రం: 5.00గంటలకు | ప్రభోత్సవం |
| | రాత్రి: 7.00గంటలకు | నందివాహన సేవ |
| | రాత్రి: 10.00గంటల నుంచి | శ్రీవారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ |
| | రాత్రి: 12.00గంటలకు | కళ్యాణోత్సవం |
| 09.03.2024 | సాయంకాలం:5.00గంటలకు | రథోత్సవం |
| | రాత్రి:8.00గంటలకు | తెప్పోత్సవం |
| 10.03.2024 | ఉదయం:9.00గంటలకు | పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం,త్రిశూల స్నానం,వసంతోత్సవం |
| | సాయంత్రం:6.00గంటలకు | సదస్యం, నాగవల్లి, ఆస్థాన సేవ |
| | రాత్రి:7.30గంటలకు | ధ్వజారోహణ |
| 11.03.2024 | రాత్రి:7.30గంటలకు | అశ్వవాహన సేవ |
| | రాత్రి:8.00గంటలకు | పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ |



రెడ్డివారి చక్రపాణిరెడ్డి
అధ్యక్షులు, ధర్మకర్తల మండలి


డి. పెద్దిరాజు ఎం.ఎ.
కార్య నిర్వహణాధికారి

## పాలనపైనే దృష్టి పెట్టిన ఘనత కేసీఆర్‌దే

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : పనిపైనే దృ‌ుష్టి పెట్టి పాలన సాగించిన ఘనత కేసీఆర్ దక్కుతందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తలం గురువారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. గతంలో చిన్న ఘర్షణ లేకుండా కేసీఆర్ పాలన సాగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతున్న భాష అత్యంత చిల్లరగా మారిందని ధ్వజమెత్తారు.దేశంలో ఇలాంటి దౌర్భాగ్య సీఎంను ఎప్పుడూ చూడలేదు అన్నారు.అత్యంత స్నేహ పూర్వక వాతావరణంలో ప్రజలు మెలిగేలా సుపరిపాలన అందించారని చెప్పారు. ఎంతో మంది ఎన్నో ఆరోపణలు చేసినా, ఇష్టారీతిగా మాట్లాడినా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదన్నారు.కానీ, సీఎం రేవంత్ రెడ్డి రోజు కేసీఆర్ను విమర్శించడాన్నే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ను తిడితేనే పెద్దవాళ్లం అవుతామనకుంటే ప్రయోజనం ఉండదన్నారు. చేసే పని ద్వారా కేసీఆర్ను మరిపించేలా పాలన ఉండాలని హితవు పలికారు. ఇప్పటికైనా దూషణలు మాని ప్రజా సమస్యలపై దృ‌ుష్టి పెట్టాలని నిరంజన్రెడ్డి సూచించారు. సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆ సందర్భంగా మాట్లాడితే తమ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, తమ క్యాడర్ ప్రతిఘటిస్తే తమకు సంబంధం లేదని హెచ్చరించారు. హుందాతనంగా తెలంగాణ పరిపాలన సాగాలని అన్నారు.తమ పార్టీని ఎదిరించే శక్తి రేవంత్ రెడ్డికి లేదని, బొటా బోటి మెజార్టీతో ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అంతమాత్రాన విర్రవీగితే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అభివృ‌ద్ధి సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో పరుగులు పెట్టిందని చెప్పారు.ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి మాజీ చైర్మన్ మరియు వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గౌండ్ల నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.



# 17న చిలకలూరిపేటలో ఉమ్మడి మేనిఫెస్టో



- రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ - జన సేన పొత్తు
- మేనిఫెస్టోపై ఓ నిర్ణయానికి వచ్చిన బాబు-పవన్
- చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ
- పాల్గొననున్న ఇరు పార్టీల అధినేతలు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల హీట్ మరింత తీవ్ర స్థాయికి వెళ్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ప్రకటనతో ముందంజలో ఉన్న టీడీపీ జనసేన ఇప్పుడు మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టారు. బుధవారం సమావేశమైన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ చర్చల్లో భాగంగా మేనిఫెస్టోపై కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. టీడీపీ, జనసేన కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ఈనెల 17న విడుదల చేయాలని నిర్ణయంచారు. ఇరు పార్టీల అధినేతల సూచనలతో సమావేశమైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈ ఉదయం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి అందులో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించారు. టీడీపీ జనసేన ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన అచ్చెన్నాయుడు... ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ - జన సేన పొత్తు పెట్టుకున్నాయని వెల్లడించారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత రెండు పార్టీల మధ్య తగాదాలు పెట్టాలని వైసీపీ ప్రయత్నించిందని అవి వర్కౌట్ కాలేదన్నారు. ఈ నెల 17 న చిలకలూరిపేటలో భారీ సభ నిర్వహణకు రెండు పార్టీల నిర్ణయించినట్టు తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు భవిష్యత్ ప్రణాళికను అదే రోజు వివరిస్తామన్నారు. చరిత్ర సృ‌ుష్టించేలా 10 లక్షల మందితో చిలకలూరిపేటలో సభ నిర్వహిస్తామన్నారు అచ్చన్నాయుడు. అనంతరం మాట్లాడిన నాదెండ్ల మనోహర్... చిలకలూరిపేట సభలో అందరూ భాగస్వామ్యం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. వివిధ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి సభను విజయవంతం చేస్తామన్నారు. సూపర్ 6 నినాదంతో అభివృ‌ద్ధి లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ భద్రతా సిబ్బంది, జనసేన టీంలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయపెట్టాలని ప్రయత్నం చేస్తే అది సఫలం కాదన్నారు నాదెండ్ల.

# అక్క చెల్లెమ్మల సాధికారతే లక్ష్యం



- 27 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత
- ఒక్కో మహిళ ఖాతాలో రూ.18,750 చొప్పున నగదు
- అక్కచెల్లెమ్మల పేరిట 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలిచ్చాం
- బాబు పేరు చెపితే అవినీతి మోసం గుర్తొస్తాయి
- దత్తపుత్రుడు వివాహ వ్యవస్థకే కళంకం
- అనకాపల్లి జిల్లా పిసినికాడ వద్ద చేయూత నిధుల విడుదల
- సభలో పవన్- బాబులపై సీఎం జగన్ విసుర్లు

అనకాపల్లి... దేశంలో మరే రాష్ట్రం చేయలేని విధంగా అక్క చెల్లెమ్మల సాధికారతే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని సీఎం జగన్ అన్నారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడలో నాలుగో విడత చేయూత నిధులను ఆయన విడుదల చేశారు. 26 లక్షల 98 వేల 931 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత పథకం కింద ఒక్కో మహిళ ఖాతాలో రూ.18,750 చొప్పున నగదు వేయనున్నారు. వైఎస్సార్ చేయూత కార్యక్రమంతో ప్రతీ మహిళకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని.. 14 రోజుల పాటు చేయూత నిధుల కార్యక్రమం కొనసాగుతుందని జగన్ అన్నారు. 'గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మల కోసం ఏ రోజూ ఆలోచించలేదు. మహిళలకు చేయూతనిచ్చి చేయి పట్టుకుని నడిపిస్తున్నాం. అమ్మఒడి పథకంతో 53 లక్షల మంది తల్లులకు అండగా నిలిచాం. పిల్లల చదువుల కోసం ఈ స్థాయిలో అండగా నిలిచిన ప్రభుత్వం మరెక్కడా లేదు. అక్కచెల్లెమ్మల పేరిట 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలిచ్చాం. లంచాలు, అవినీతికి తావు లేకుండా ప్రతీ పథకానికి సంబంధించిన లబ్ధిని నేరుగా ఖాతాల్లోనే జమ చేస్తున్నాం. గతానికి, ఇప్పటికీ ఉన్న తేడాని ప్రజలు గమనించాలి.' అంటూ జగన్ పేర్కొన్నారు.

మహిళా దినోత్సవం ముందు రోజు అక్క చెల్లెమ్మలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా, గర్వంగా ఉందని సీఎం జగన్ అన్నారు. 58 నెలల పాలనా కాలంలో మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా అడుగులు వేశామని చెప్పారు. 'గత ప్రభుత్వం అక్క చెల్లెమ్మల కోసం ఏనాడూ ఆలోచించలేదు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ ఆర్థిక సాయం అందించాం. 1,68,018 మంది అక్క చెల్లెమ్మలు కిరాణా దుకాణాలు నడువుతున్నారు. 3,80,466 మంది అక్క చెల్లెమ్మలు ఆవులు, గేదెలు కొన్నారు. 1,34,514 మంది గొర్రెలు, మేకల పెంపకం చేస్తున్నారు. ఇప్పుడు 26,98,931 మందికి రూ.5,060 కోట్లు జమ చేస్తున్నాం.' అని సీఎం వివరించారు.

ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ పై సీఎం జగన్ తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు పేరు చెబితే మోసాలు, నయ వంచనలే గుర్తొస్తాయని మండిపడ్డారు. 'చంద్రబాబు పేరు చెబితే పొదువు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుంది. దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశాడు. 2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశారా.?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. ఆయన్ను నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమూ లేదు. బీసీలకు ఆయన చేసింది సున్నా. ఎన్నికలు వచ్చినప్పుడే ఆయనకు బీసీలు గుర్తొస్తారు. చంద్రబాబు, దత్తపుత్రుడితో కలిసి రాబోయే రోజుల్లో మరిన్ని అబద్ధాలు చెబుతారు. కేజీ బంగారం, ఇంటికో బెంజ్ కారు ఇస్తామంటారు.' అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రానికి న్యాయం



- పార్టీ సమావేశంలో ఎమోషనల్ అయిన షర్మిల
- మోడీ ఏపీకి అన్యాయం చేశారని ఆగ్రహం
- ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు
- పదేళ్లు మనల్ని గొర్రెల్ని చేశారు!
- బీజేపీ అంటే బాబు,జగన్,పవన్

విజయవాడ : ప్రత్యేకహోదా విషయంలో పదేళ్లుగా ప్రజల్ని రెండు పార్టీలు గొర్రెల్ని చేస్తున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న సమయంలోనే భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రానికి అన్యాయం చేసి వెన్నుపోటు పొడిచిన వాళ్లకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రం అన్యాయం జరుగుతుందని గద్గద స్వరంతో కన్నీరు పెట్టుకున్నారు. హోదా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల స్లోగన్ కాదని.. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం రాష్ట్రానికి న్యాయం చేయడం కోసమేనని స్పష్టం చేసారు. కాంగ్రెస్ పార్టీ అందుకే హోదా డిక్లరేషన్ ప్రకటించిందని స్పష్టం చేశారు. కల్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పార్టీలో చేరడానికి వచ్చిన నేతలను ఉద్దేశించి షర్మిల ప్రసంగించారు. వారితోప్రత్యేక హోదా సాధన లక్ష్యంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా భావోద్వేగపూరితంగా ప్రసంగించారు.

పదేళ్ల తర్వాత హోదా అనే ఊసే లేదు.. హోదా అంటే ఏంటో అని వింతగా చూస్తున్నారు.. కాంగ్రెస్ ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలని నిర్ణయించుకుందన్నారు. ప్రత్యేక హోదా ఉద్యమాన్ని బుజాన ఎత్తుకున్నది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. ఉద్యమం ఉవ్వెత్తున జరగక పోతే మనకు హోదా రాదు .. 10 ఏళ్లలో ఏ ఒక్కరూ పోరాటం చేసింది లేదు..ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు అని స్పష్టం చేశారు. అంబేద్కర్ ప్రజలు గొర్రెలు లెక్క కాదు...సింహాల లెక్క బ్రతకాలి అన్నాడని ..గొర్రెలను బలి ఇస్తారు..సింహాలను బలి ఇవ్వరు అని అన్నారని గుర్తు చేశారు. హోదా విషయంలో మనం 10 ఏళ్లు గొర్రెలు అయ్యాం అందుకే మనల్ని బలి ఇచ్చారన్నారు. మొదటి 5 ఏళ్లు చంద్రబాబు మనలను గొర్రెలను చేశాడు ..తర్వాత జగన్ మరో 5 ఏళ్లు గొర్రెలను చేశాడు.. ఇప్పుడు మనం గొర్రెలం కాదు సింహాలం అని స్పష్టం చేశారు. సింహాల లెక్క పోరాటం చేయక పోతే హోదా రాదని.. పోరాడితే పోయేది ఏమి లేదు..బానిస సంకెళ్లు తప్పా అని పిలుపునిచ్చారు. ఇన్నాళ్లు మనం మంచితనం గా ఉన్నది చాలు ..మంచితనం ఉంటే మనకు హోదా ఇవ్వలేదన్నారు. మంచితనంగా ఉంటే పోలవరం కట్టారా అని ప్రశ్నించారు. ఆంధ్రులను మోసం చేసిన మోడీ ఒక డి ఫాల్టర్ .. మోడీ ఒక్కా...హోదా వచ్చి ఉంటే మన రాష్ట్రం ఎక్కడో ఉండేదన్నారు. హోదా వస్తె 15 లక్షల కోట్ల రూపాయలు వచ్చేవి. అభివృ‌ద్ధిలో ఎక్కడో ఉండే వాళ్ళం.. చంద్రబాబు కి రాష్ట్ర అభివృ‌ద్ధి అవసరం లేదు .. రక్తం పంచుకు పుట్టిన జగన్ అన్న కి సైతం అభివృ‌ద్ధి ధ్యాస లేదన్నారు. మాట ఇచ్చి మడత పెట్టిన ఘనత జగన్ దన్నారు. వ్యక్తిగత రాజకీయాల కోసం నేను ఆంధ్ర కు రాలేదని.. నాకు రాజకీయాలు కావాలంటే 2019 లోనే ఇక్కడ పార్టీ పెట్టే దాన్నని గుర్తు చేశారు. కేవలం హోదా సాధన,విభజన సమస్యల సాధన కోసమే అడుగు పెట్టానని స్పష్టం చేసారు. రాహుల్ ఇచ్చిన మాట పట్టుకొని బిడ్డ ఆంధ్రలో అడుగు పెట్టిందన్నారు. హోదాపై మొదటి సంతకం పెడతా అని హామీ ఇచ్చారు కాబట్టే వచ్చా ..హోదా లేకపోతే ఆంధ్ర రాష్ట్ర అభివృ‌ద్ధి లేనే లేదన్నారు. హోదా సాధన వరకు విశ్రమించేది లేదన్నారు. బీజేపీ కి రాష్ట్రంలో ఒక్క ఎంపీ లేదు,ఒక్క ఎమ్మెల్యే లేదు ..అయినా రాష్ట్రంలో బీజేపీ రాజ్యం ఎలుతుందని విమర్శించారు. బాబు,జగన్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు .. బాబు అధికారంలో ఉంటే బీజేపీ ఉనట్లే .జగన్ ఉన్నా బీజేపీ ఉన్నటేనన్నారు. బీజేపీ నిర్ణయాలను ఒక్కరోజు వ్యతిరేకించరు ..మోడీకి ఊడిగం చేస్తున్నారు ..బీజేపీ తో ఉన్న అక్రమ పొత్తులకు కాంగ్రెస్ ప్రతి కార్యకర్త జనాలకు అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు పిలుపునచ్చారు.

## రేవంత్‌ది మహిళా వ్యతిరేక సర్కారు

- ప్రభుత్వం కృత్రిమ కరువును సృష్టించింది
- కాళేశ్వరంను బద్నాం చేయాలనే కృత్రిమ కరువు
- జీవో 3 ద్వారా ఆడబిడ్డలకు అన్యాయం
- రేవంత్ రెడ్డి బీజేపీతో కలుస్తారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టీకరణ

హైదరాబాద్ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీతో కలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బీజేపీ సహకారంతో పదేళ్ల పాటు అధికారంలో ఉంటానని ముఖ్యమంత్రి అంటున్నారని చెప్పారు. ఇది ప్రజా పాలన కాదు... ప్రజా వ్యతిరేక పాలన అని ధ్వజమెత్తారు. జీవో 3కి వ్యతిరేకంగా తాము తలపెట్టిన ధర్నాకు అనుమతించాల్సిందేనని, అనుమతి ఇవ్వకపోయినా ధర్నా చేసి తీరుతామని తేల్చిచెప్పారు. గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకు తరతరాల పాటు నష్టం జరిగే చర్యలు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసన వ్యక్తం చేస్తూ భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 8న ధర్నాను తలపెట్టామని, కానీ ఇప్పటి వరకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. అనుమతి వస్తే రాష్ట్రంలో ఉన్న ఆడబిడ్డలకు జీవో 3 వల్ల నియామకాల్లో జరిగే నష్టం గురించి వివరించాలని భావించామని అన్నారు. జీవో 3 మహిళలకు నియామకాల్లో అన్యాయం చేయడం దారుణమని ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్ మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా మారబోతుందని తెలిపారు. మహిళల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉద్యోగావకాశాలకు గండి కొడుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో ఎవరైనా ఎక్కడైనా ధర్నాలు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి అన్నారని, ఆ మాట మీద నిలబడితే తమకు అనుమతి ఇవ్వాలని తేల్చిచెప్పారు. తాము శాంతియుతంగానే ధర్నాను నిర్వహిస్తామని అన్నారు. పోలీసులు అనుమతించకపోయినా ధర్నా చేసే ప్రయత్నం చేస్తామని ప్రకటించారు. ధైర్యం ఉంటే అనుమతి ఇవ్వాలని సూచించారు. కరువు వచ్చిందని, ఎవరూ తాగునీళ్లు, సాగునీళ్లు అడగవద్దని ముఖ్యమంత్రి అన్నట్లు అన్ని పత్రికల్లో వార్త వచ్చిందని ప్రస్తావించిన ఎమ్మెల్సీ కవిత.... ఇది కరువు కాదు. కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్ ను బద్నాం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సృ‌ుష్టించిన కృ‌త్రిమ కరువు అని వ్యాఖ్యానించారు.

# ఐదుగురు రెడ్డి నేతల కబంధ హస్తాల్లో సీమ

- ఇరుక్కుపోయిందంటూ జనసేనాని వ్యాఖ్యలు
- చిత్తూరు ఎమ్మెల్యే చేరిక కార్యక్రమంలో పవన్ కీలక వ్యాఖ్యలు
- రౌడీయిజం చేస్తామంటే ..కాళ్లకు కాళ్లు.. కీళ్లకు కీళ్లు విరగ్గొడతా
- లేఖలు రాసిన వాళ్లు.. సలహాలు ఇచ్చిన వాళ్లు వైసీపీలో చేరిపోయారు
- వైసీపీ అవమానించిందని ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆగ్రహం



తిరుపతి... రాయలసీమ ఐదుగురు రెడ్డి నేతల హస్తాల్లో ఇరుక్కుపోయిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ గెలిస్తే రాయలసీమ గురించి మర్చిపోవచ్చున్నారు. ఎర్రచందనం దుంగలు కొట్టే వారిని ఎమ్మెల్యేలుగా నిలబెడుతున్నారని వారు గెలిస్తే ఏం చేస్తారన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పై పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇది 2009 కాదని.. 2024 అని జగన్ గుర్తు పెట్టుకోవాలన్నారు. రౌడీయిజం చేస్తామంటే కుదరదని...కాళ్లకు కాళ్లు.. కీళ్లకు కీళ్లు విరగ్గొడతామన్నారు. ప్రజా పోరాటాలకు రాయలసీమ ప్రజలు పెద్ద ఎత్తున వస్తారు కానీ.. ఎన్నికలు వచ్చే సరికి వెనక్కి తగ్గుతారన్నారు. సమావేశంలో తనకు సలహాలు ఇచ్చే ప్రయత్నం చేసి వైసీపీలోకి వెళ్లిన కాపు నేతలపై సెటైర్లు వేశారు. అలా చేయాలి.. ఇలా చేయాలని లేఖలు రాసిన వాళ్లు.. సలహాలు ఇచ్చిన వాళ్లు వైసీపీలో చేరిపోయారన్నారు. తనకు సీట్లు ఇవ్వడం.. తీసుకోవడం తెలియదా అని ప్రశ్నించారు. కాపు రిజర్వేషన్ల కోసం మాట్లాడే వాళ్లు పద్ధతిగా మాట్లాడాలనిసూచించారు. పవన్ కల్యాణ్ కు అదే పనిగా లేఖలు రాసిన హరిరామ జోగయ్య కుమారుడు వైసీపీలో చేరారు. ముద్రగ కుటుంబం కూడా వైసీపీలో చేరాలని నిర్ణయించుకుంది. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. ఆయనకి జనసేన కండువా కప్పి పార్టీలోకి పవన్ కళ్యాణ్ ఆహ్వానించారు. ఆరణి శ్రీనివాస్ నేతృ‌ుత్వంలో జనసేనలోకి చిత్తూరుకు చెందిన పలువురు వైసీపీ నేతలు చేరారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో నేను ఎన్నో అవమానాలకు గురయ్యాను అని చెప్పుకొచ్చారు. నేను వైసీపీ బాధితుణ్ని.. బలిజ సామాజిక వర్గం నుంచి నేనొక్కడ్నే ఎమ్మెల్యేను.. కానీ నన్ను వైసీపీ అవమానించింది.. పవన్ కళ్యాణ్ ప్రజల కోసమే తపిస్తారు.. పవన్ ఒక్కో మాట.. ఒక్కో తూటా.. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నా.. పవన్ కళ్యాణ్ విధానాలు ఆకర్షించాయని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ పేర్కొన్నారు ఇవాళ్టి నుంచి పవన్ కళ్యాణ్ తో నడుస్తా అంటూ చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ వెల్లడించారు. రాయలసీమలో పార్టీని బలోపేతం చేసేందుకు కృ‌ుషి చేస్తాను అని పిలువునిచ్చారు.రాయలసీమలోనే కాదు.. గ్రేటర్ రాయలసీమలో నేను జనసైనికులతో కలిసి నడుస్తా.. జనసైనికులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా.. పవన్ కోసం పార్టీ కోసం పని చేస్తున్నారు అని ఆయన చెప్పుకొచ్చారు. పవన్ నన్ను బావిలో దూకమంటే దూకడానికి కూడా సిద్దంగా ఉన్నాను అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ వెల్లడించారు.

# రెండు నెలలు ఓపిక పట్టండి

- దొంగ కేసులు ఎత్తివేస్తాం
- వైకాపా పాలనలో 300 మంది బీసీలను హత్య చేశారు
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపణలు



హిందూపురం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మడకశిరలో మలివిడత నిర్వహించిన తెదేపా శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో 300 మంది బీసీలను హత్య చేశారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. రెండు నెలలు ఓపిక పట్టాలని.. ఆ దొంగ కేసులు ఎత్తివేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ వర్గాలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. బీసీలకు స్వయం ఉపాధి కోసం ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. ఆదరణ పథకం కింద రూ.5వేల కోట్లు కేటాయిస్తామన్నారు. తెదేపా తీసుకొచ్చిన 100 సంక్షేమ కార్యక్రమాలను జగన్ రద్దు చేశారని లోకేశ్ విమర్శించారు.

## మాదిగ సామాజిక వర్గానికి పెద్దపల్లి సీటు?

- రాహుల్ గాంధీ మొగ్గు
- ఎన్నికల కమిటి భేటీలో చర్చ
- గజ్జల కాంతం వర్సెస్ గడ్డం వంశీకృష్ణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ వ్యవహారం ఆసక్తికరంగా మారింది. ఈ సీటు కోసం కాంగ్రెస్ నాయకులు హేమాహేమీలు పోటీపడుతున్నారు. ప్రత్యేకించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తెలంగాణ జేఏసీ చైర్మన్ గజ్జల కాంతంతోపాటు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృ‌ష్ణ కూడా టికెట్ కోసం పోటీ పడుతున్నారు. అయితే పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గం పరిధిలో దాదావు నాలుగు లక్షల మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్నరు. అందువల్ల ఆ సామాజిక వర్గానికి టికెట్ కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ రాహుల్ గాంధీ దాకా చేరింది . అదే విషయాన్ని హై కమాండ్ చురుకుగా పరిశీలిస్తున్నది. అదే విధంగా లక్షన్నర ఓట్ల దాకా ఉన్న మాల సామాజిక వర్గం నుంచి గడ్డం వశీకృ‌ష్ణ కూడా టికెట్ అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఇద్దరు పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అయితే పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ మాత్రం మాదిగలకే ఈ సీటును కేటాయించారు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్టాన వర్గం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గంలోని మంథని, రామగుండం, ధర్మపురి, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల ,పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో దాదావు 80 శాతం దాకా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉండడం విశేషం. వాస్తవానికి ఈ నియోజకవర్గం నుంచి టికెట్లు కోరుతున్న గజ్జల కాంతం రాష్ట్రంలో మరియు పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గంలో ప్రజలకు సుపరిచితులు. తెలంగాణ జేఏసీ చైర్మన్గా ఉద్యమ పతంలో పయనించారు. రాష్ట్రంలో మొత్తం లోక్సభ నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వు అయ్యాయి. వాటిలో మాదిగ సామాజిక వర్గానికి రెండు, మాల సామాజిక వర్గానికి ఒకటి కేటాయించాలని ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఉన్నట్టు సమాచారం. దళిత ఉద్యమంలో సైతం గజ్జల కాంతం పాల్గొన్నారు. కాంగ్రెస్ పటిష్టత కోసం కృ‌ుషి చేశారు .తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టి జాక్ ఏర్పాటు చేసి చైర్మన్గా, రాష్ట్ర సాధనలో కీలకమైన పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే గజ్జల కాంతం కు టికెట్ ఇవ్వాలని ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉండడం ఇక్కడ కొసమెరుపు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అధిష్టానం మరియు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీకి కూడా దరఖాస్తు చేసుకున్నారు. గురువారం జరిగిన ఎన్నికల కమిటి భేటీలో కూడా పెద్దపల్లి లోక్సభ సీట్లు ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది.

# చేవెళ్ల ఎంపీ బరిలో బీసీ అభ్యర్థి

- కసరత్తు ప్రారంభించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- మొట్ట మొదటిసారిగా బీసీ అభ్యర్థిని పోటీలోకి దించనున్న అధిష్టానవర్గం
- నాగేందర్ గౌడ్ వైపే హైకమాండ్ మొగ్గు?
- తుది నిర్ణయంపై కొనసాగుతున్న ఉత్కంఠ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మారుతున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో చేవెళ్ల లోక్సభ నియోజకవర్గానికి వెనుకబడిన తరగతుల కు చెందిన అభ్యర్థిని బరిలోకి దింపాలని యోచనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారు. ఆ దిశగా సీరియస్ గా కసరత్తు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ మొట్టమొదటిసారిగా ఈ నియోజకవర్గం నుంచి బీసీ అభ్యర్థిని బరిలోకి దించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. సిట్టింగ్ ఎంపీకి కాకుండా ఈసారి బీసీ అభ్యర్థిని రంగంలోకి దించితే ప్రయోజనం ఉంటుందనే అభిప్రాయం భారత రాష్ట్ర సమితి పార్టీ అధిష్టానం వర్గంలో ఉంది. చేవెళ్ల లోక్సభ నియోజకవర్గం ంలో దాదావు 60 శాతం కు పైగా బీసీలు ఉన్నారు. అందువల్లనే గురువారం కూడా పార్టీ అధినేత కేసిఆర్ చేవెళ్లపై మరోసారి సమాలోచనలు జరిపారు. ఈ క్రమంలోనే గౌడ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి టికెట్ ఇస్తే ఎలా ఉంటుందని దిశగా కూడా కసరత్తు ముమ్మరంగా జరుగుతున్నది. ముఖ్యంగా దీనికి సంబంధించి మాజీ టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి మాజీ చైర్మన్ మరియు వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జి. నాగేందర్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ చురుకుగా పరిశీలిస్తున్నరు. పార్టీలో మొదటి నుంచి కొనసాగుతూ బలమైన బీసీ నేతగా పేరుపొందిన నాగేందర్ గౌడ్ సామాజిక సామాజిక వర్గానికి చెందిన దాదావు మూడు లక్షల పై ఓటర్లు చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గంలో ఉండడం విశేషం. దీనికి సంబంధించి ఇప్పటికే నాగేంద్ర గౌడ్ పేరును అధిష్టాన వర్గం చురుకుగా పరిశీలిస్తుండగా, ఆ మేరకు త్వరలోనే త్వరలోనే తుది నిర్ణయం తీసుకోవచ్చునని పార్టీ వర్గాలు నేడు ఇక్కడ పేర్కొన్నాయి. చేవెళ్ల లోక్సభ నియోజకవర్గంలో కచ్చితంగా పార్టీ గెలవాలంటే బీసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చిన నేపథ్యంలో ఈ విషయం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. నాగేందర్ గౌడ్ కు ఎంపీ టికెట్ ఇచ్చే విషయంలో కేసీఆర్ కూడా పార్టీ సీనియర్లతో , మాజీ మంత్రులతో ,మాజీ ఎంపీలతో ,ఎమ్మెల్యేలతో లోతుగా కసరత్తు ప్రారంభించారు.



## కొలిక్కి వస్తున్న ధరణి భూసమస్యలు

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి ఆధ్యయనం చేయకుండా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఏదో ఒక కుటుంబం ధరణితో సమస్యలను ఎదుర్కొంటుందని, ఈ సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2,46,536 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఈ నెల 1వ తేది నుండి ఎమార్వో స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఈ స్పెషల్ డ్రైవ్ లో 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రోజుకు 15వేలకు పైగా దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్ మ్యూటేషన్ కు సంబంధించి 15,070 దరఖాస్తులకు 5,471 పరిష్కరించడం జరిగింది. గ్రీవెన్స్ ఆఫ్ ల్యాండ్ మ్యాటర్ 40,605 దరఖాస్తులకు గాను 17,372; పాస్ బుక్ డేటా కలెక్షన్ కు సంబంధించి 1,01,132 దరఖాస్తులకు గాను 27,047 పరిష్కరించడం జరిగింది. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తులకు గాను 9,883 పరిష్కరించడం జరిగింది.

రెవెన్యూ సిబ్బందికి అభినందనలు

ఇప్పటివరకు జరిగిన ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా పెండింగ్ లో ఉన్న భూసమస్యలను అధికారుల సిబ్బంది పరిష్కరించడంపట్ల మంత్రిగారు వారికి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్పూర్తిని కొనసాగించాలని మంత్రి అభిలాషించారు.



# కసరత్తు కొలిక్కి

- గెలుపు గుర్రాలపై కాంగ్రెస్ ఫోకస్
- అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో లోతుగా చర్చ
- లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదలపై స్పష్టతకు వచ్చిన హైకమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంటు ఎన్నికల్లో సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిటీ ప్రతిపాదిత జాబితాను ఢిల్లీకి పంపించింది. జాతీయ ఎన్నికల కమిటీ దీనికి సంబంధించి చేస్తున్న కసరత్తు పూర్తి కావచ్చింది. దాదావు 5 సీట్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టికెట్ల విషయమై స్పష్టతకు వచ్చారు. మహబూబ్నగర్ సీటును వంశీ చంద్ రెడ్డికి ఇస్తున్నట్టు బహిరంగంగా ప్రకటించారు. ఈ క్రమంలోనే గురువారం ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత జాబితాకు సంబంధించి జరిగిన కాంగ్రెస్ భేటీలో పాల్గొన్నారు. గెలువు గుర్రాలకు సంబంధించి లోతుగా చర్చించారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ గురువారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి కూడా కచ్చితంగా మెజార్టీ ఎంపీ సీట్లను గెలిపిస్తానని మరోసారి బేటిలో మాట ఇచ్చారు. ప్రత్యేకించి చేవెళ్ల లోక్శభ నియోజకవర్గ విషయంలో వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. అందువల్లలోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ కమిటీ మొదటి విడత జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకి సంబంధించి దాదావు అన్ని నియోజకవర్గాల విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతకు వచ్చారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) దేశ రాజధానిలో సమావేశం కాగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పలు సలహాలు సూచనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేసినట్టు తెలిసింది. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన ఆ దిశగా పూర్తి స్వేచ్చను ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో లోక్ సభ అభ్యర్థులను పరిశీలించి, నిర్ణయించే అవకాశం ఉందనీ సంకేతాలించిన రేవంత్ రెడ్డి, అభ్యర్థిలెం కీలక పాత్ర పోషించారు. ఈ సమావేశం గురువారం సాయంత్రం జరుగుతుందని ఏఐసీసీ కమ్యూనికేషన్స్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కీలకమైన అభ్యర్థుల ఎంపిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు ఇతర సీనియర్ నేతలు హాజరుకానున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాల చెలరేగిన నేపథ్యంలో ఈ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాస్తవానికి తెలంగాణలోని ఖమ్మంలోక్శభ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని పోటీ కోసం ఆహ్వానించారు. కాగా.. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి 195 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను గత వారం బీజేపీ విడుదల చేసింది. కానీ కాంగ్రెస్ ఇప్పటి వరకు ఒక్క అభ్యర్థిని కూడా అధికారికంగా ప్రకటించలేదు. అయితే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి వీలుగా పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి నల్గొండ సీటును, అదేవిధంగా భువనగిరి సీటును రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, అదేవిధంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు వంశీకృష్ణ కూడా పెద్దపల్లి సీటును ఆశిస్తున్నారు. అక్కడ తెలంగాణ జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం ఎంపీ సీటును గట్టిగా కోరుతున్నారు. అది ప్రస్తుతం రాహుల్ గాంధీ చేతుల్లో ఉంది. మెజార్టీ ఓటర్లు కలిగిన మాదిగ సామాజిక వర్గానికి సీటింగ్ కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అక్కడ పెద్దపల్లిలో గజ్జల కాంతం కు సీట్ కేటాయించాలని నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్లు సమాచారం. మహబూబ్నగర్ లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ వంశీ చంద్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఖమ్మం సీటును మాజీ ఎంపీ హనుమంతరావు, చేవెళ్ల సీటును మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆశిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి మాత్రం సునీత మహేందర్ రెడ్డి వైపు మొగ్గు చూవుతున్నారు. ఇదిలా ఉండగా మరోవైపుఅమేథీ నుంచి రాహుల్ గాంధీ, గతంలో సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్ బరేలీ నుంచి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయడంపై ఊహాగానాలు జోరందుకున్నాయి. గురువారం సాయంత్రం జరిగిన భేటీలో ఈ అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ఈ రెండు స్థానాలు గాంధీ కుటుంబానికి కంచుకోటలుగా పరిగణిస్తుండటంతో కాంగ్రెస్ మొదటి కుటుంబానికి చెందిన ఇద్దరు వారసులు అక్కడి నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ స్థానిక యూనిట్లు డిమాండ్ చేస్తున్నాయి. యూపీలోని అమేథీ నుంచి రాహుల్ గాంధీ, అదే రాష్ట్రంలోని రాయ్ బరేలి నుంచి ప్రియాంక గాంధీ లోక్ సభకు పోటీ చేస్తారని ఆ పార్టీకి చెందిన నాయకులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాహుల్ గాంధీని ఖమ్మం నుంచి పోటీ చేయాల్సిందిగా సోనియాగాంధీని పోటీ చేయాలని కోరారు. అయితే ఆమె రాజ్యసభకు ఎన్నిక కావడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ పై ఫోకస్ పెట్టారు. 2004 నుంచి అమేథీ ఎంపీగా ఉన్న రాహుల్ గాంధీ గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ కేరళలోని వయనాడ్ నుంచి గెలిచారు. అయితే రాయ్ బరేలి నుంచి ప్రియాంక తొలిసారి అరంగేట్రం చేయనున్నారు. ఇదిలా ఉండగాఇప్పటికే పలు రాష్ట్రాలు ఆయా స్క్రీనింగ్ కమిటీల సమావేశాలు నిర్వహించి తమ రాష్ట్రాల్లోని స్థానాలకు అభ్యర్థుల జాబితాను పంపించాయి. పార్టీ అధ్యక్షుడు ఖర్గే అధ్యక్షతన గురువారం సమావేశం అయిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలోని ఎంపీ అభ్యర్థులపై ఫోకస్ పెట్టింది. ఆ అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించడం జరిగింది. వివాదాలు లేని స్థానాలను మరికొద్ది గంటల్లో ప్రకటించే అవకాశం ఉంది.

## బిగుస్తున్న ఉచ్చు

# కెసిఆర్‌ను సైతం విచారిస్తారా?


### కీలక నిందితునిగా మారనున్న సస్పెండెడ్ డి.ఎస్.పి ప్రణీత్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ ప్రణీత్ రావు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రణీత్ రావు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరోలో పని చేశారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేతలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే జర్నలిస్టుల ఫోన్ ను ప్రణీత్ రావు ట్యాప్ చేసినట్లు పోలీసు అధికారుల విచారణలో తేలింది. దీంతో ప్రణీత్ రావు సస్పెండ్ చేశారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలియగానే ప్రణీత్ రావు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో కు వెళ్లినట్లు గుర్తించారు. ఎస్వోటీ లాగర్ రూమ్లో ప్రణీత్రావు విధ్వంసం సృష్టించినట్లు విచారణలో గుర్తించినట్లు సమాచారం. ప్రణీత్ రావు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరోలో ఆపరేషన్ డిపార్ట్ మెంట్ కు హెడ్ గా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగానే.. అదే రోజు రాత్రి ఎస్ఐబీ ఆఫీస్ కు వెళ్లినట్లు గుర్తించారు. అతను రాత్రి 9 గంటలకు ఎలక్ట్రిషియన్ సహాయంతో సీసీ కెమెరాలు ఆఫ్ చేయించాడు. తర్వాత లాగర్ రూమ్ లోకి వెళ్లాడు. అక్కడు 45 హార్డ్ డిస్కలను ధ్వంసం చేశాడు. వాటి స్థానంలో కొత్త హార్ట్ డిస్కులు పెట్టాడు. దాదావు 16 వందలకు పైగా డాక్యుమెంట్లను సెలర్ లోకి తీసుకొచ్చి కాల్చేశాడు. ఎంఈఐ నెంబర్లను ధ్వంసం చేసినట్లు పోలీస్ విచాణలో తేలింది. ప్రణీత్ రావు అనధికారికంగా రాజకీయ ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అందుకే అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు ప్రణీత్ రావు బంధువు అవుతాడు. అందుకే అతన్ని ఎస్ఐబీలో అపాయింట్ చేసినట్లు తెలిసింది. కేసీఆర్ ఆదేశాల మేరకే ప్రణీత్ రావు ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫోన్ ట్యాప్ చేసి ఆ ఫోన్ సంభాషణకు కేసీఆర్ కు వినిపించే వారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ కేసులో బలమైన ఆధారులు ఉంటే కేసీఆర్ ను కూడా విచారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గెజిట్ కొట్టివేత

- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌ల నియామకంపై కొనసాగుతున్న సస్పెన్స్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం పై హైకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ప్రభుత్వం తాజాగా ఇద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అమీర్ అలీఖాన్ లను నియమిస్తూ జారీ చేసిన గెజిట్ ను హైకోర్టు కొట్టి వేసింది. వీరి నియామకంపై ప్రభుత్వం వునఃసమీక్షించుకోవాలని ధర్మాసనం సూచించింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీంతో, ఇప్పుడు ప్రభుత్వం ఏం చేస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వానికి చుక్కెదురైంది.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియా మకాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుపట్టింది. ఈ సందర్భంగా కోదండరామ్, అలీఖాన్ల నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. మంత్రిమండలి నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉండాలని న్యాయస్థానం సూచించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం వునఃసమీక్షించుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. కోదండరాం, అమీర్ అలీఖాన్లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిం చడంపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పలు దఫాలుగా విచారణ అనంతరం హైకోర్టు గురువారం తీర్పు వెలువరిం చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ.. సిఫార్సుల తిరస్కరణలో గవర్నర్ తమిళిసై తీరును హైకోర్టు తప్పు పట్టింది. వీరి ఎన్నికను వున:పరిశీలించాలని గవర్నర్ను కోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల జాబితాను మరోసారి కేబినెట్ ముందు ఉంచి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఆర్టికల్ 171 ప్రకారం కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీల్లేదని హైకోర్టు దృష్టికి పిటిషనర్ తరువు న్యాయవాదులు తీసుకెళ్లారు. మంత్రి మండలి నిర్ణయాలకు గవర్నర్ కట్టుబడి ఉండాల్సిందేనని హైకోర్టు సూచించింది.

అభ్యంతరాలు ఉంటే కేబినెట్‌కు తిప్పి పంపాలని, తిరస్కరించరాదని హైకోర్టు సూచించింది. ఇక, ఇప్పుడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం పై ప్రభుత్వం ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## మరోసారి మోడీ ప్రధాని అయితే

# ప్రజాస్వామ్యానికి ప్రమాదమే

### ఇండియా కూటమి భేటీలో కోదండ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశానికి నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి అయితే ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో చిక్కుకునే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన నాంపల్లిలోని జన సమితి కార్యాలయంలో జరిగిన ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నగర కమిటీల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అధ్యక్ష పాలన తీసుకురావాలని దేశ అధ్యక్షుడిగా మోడీ ఉండాలని బిజెపి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో బిజెపిని అడ్డుకోవడానికి ఇండియా కూటమి భాగస్వామ్యం పార్టీలన్నీ ఐక్యంగా పనిచేసే పార్లమెంటు ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. రానున్న రోజులలో రాష్ట్ర స్థాయిలో ఇండియా కూటమి పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని దీనికి తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం కోదండరాం చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, హిందూ రాజ్యాంగా మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. సిపిఎం రాష్ట్ర నాయకుడు అబ్బాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఐక్య కార్యాచరణకు కాంగ్రెస్ పార్టీ చొర చూపాలని కోరారు. సిపిఐ అనుబంధ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు మున్నీర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సెక్యులర్ పార్టీలన్నిటిని ఐక్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి ,నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ , బీసీ సెల్ నగర అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, నగర నాయకులు ఎస్ సురేష్ కుమార్, రవికాంత్, వులి రెడ్డి జయపాల్ రెడ్డి, వులిపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మార్కు కసరత్తు

- ప్రతిష్టాత్మకంగా మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక
- బిఆర్ఎస్ తరపున ధీటైన అభ్యర్థిగా నవీన్ రెడ్డిని ప్రకటించిన కేసీఆర్
- పాలక పక్షానికి చెక్ పెట్టేందుకు పకడ్బందీ వ్యూహం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం ప్రకటించారు. ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. దీంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఆచితూచి అభ్యర్థిని ఎంపిక చేశారు. నవీన్ రెడ్డి ని గెలువు గుర్రం గా భావించారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం పార్టీ అధినేత కేసీఆర్ ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలుసుకున్నారు. ఎమ్మెల్సీల పోటీ చేసే అవకాశం ఇవ్వడం పట్ల నవీన్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నవీన్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో షాద్ నగర్ నియోజకవర్గ పరంగా, అటు జిల్లాపరంగా,అతని అనుచర సైనికులలో నూతన ఉత్సాహం నెలకొంది. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మొదల్లగూడ గ్రామానికి చెందిన నాగర్ కుంట నవీన్ రెడ్డిని మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసిన నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతలు కూడా అధినేత నిర్ణయాన్ని స్వాగతించారు. గతంలో కొత్తూరు ఉమ్మడి మండలం నుండి జడ్పిటిసిగా గెలుపొంది మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా నవీన్ రెడ్డి ప్రజలకు సేవలు అందించారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు మద్దతు తెలిపారు, ఇప్పుడు అతన్ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో షాద్ నగర్ నియోజకవర్గ పరంగా, జిల్లాపరంగా,అతని అనుచర వర్గంలో, భారత రాష్ట్ర సమితి పార్టీలో ఉత్సాహం నెలకొంది. ఇటీవల కాలంలో కేటీఆర్ సమక్షంలో షాద్ నగర్ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీలో చేరిన యువ నాయకుడు నవీన్ రెడ్డి పేరు తాజాగా మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పరిశీలనకు రావడం విశేషం. నాగర్ కుంట నవీన్ రెడ్డికి ఈ ప్రాంతంలో సంచల నాయకుడిగా పేరు ఉంది. యువత ఎక్కువ ఫాలోయింగ్ ఉండే నాయకుడిగా కూడా నవీన్ రెడ్డికి గుర్తింవు ఉంది. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో నవీన్ రెడ్డిని గుర్తుపట్టేవారు ఉన్నారు. రాజకీయంగా అందరికీ పరిచయస్తుడు కావడంతో అన్ని విధాలుగా ఎమ్మెల్సీ పదవికి అర్హుడైన అభ్యర్థిగా కేసీఆర్ ఆయనను ఎంపిక చేశారు.

# అవగాహన లేని అసమర్థ మాటలు

- బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు
- సీఎం హెూదాలో పిఎంను కలిస్తే తప్పేంటి!
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తెలంగాణ జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాజీ మంత్రిగా తాను పెద్ద నాయకులు అనుకుంటున్నారా అనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం ప్రశ్నించారు. రాజకీయాలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నా రన్నారు. గురువారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ అనుసరిస్తున్న తీరుపై, చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ తో ఇంతకాలం బిఆర్ఎస్ తో కుమ్మక్కయింది మీరు కారా కేటిఆర్ అంటూ ఆయన నిలదీశారు. బీజేపీ కేంద్రంలో అన్ని చట్టాలకు మద్దతు ఇచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శిస్తారా. మీరు చేసిన కుంభకోణాలను కాపాడుకోవడానికి మోడీతో కుమ్మక్కు కాలేదా. మోడీ కాళ్ళు మొక్కి మీ పదవులు, మీ ఆస్తులు కాపాడుకోలేదా. సిఎం రేవంత్ రెడ్డి ని విమర్శలు చేసే హక్కు మీకు లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి మోడీ ని కలిశారు. ప్రధాన మంత్రి ని ఒక ముఖ్యమంత్రి పెద్దన్న అంటే తప్పేమీ లేదు .తెలంగాణ ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం కాబట్టే రేవంత్ రెడ్డి పీఎం గారికి వినతిపత్రాలు ఇచ్చారు. మీలాగా చీకటి ఒప్పందాలు, రాత్రి పూట కలవడాలు కాంగ్రెస్ కు లేవు. మోడీని గౌరవించి మాట్లాడ్డం లో తప్పులేదు. మీవి స్వార్థ ప్రయోజనాలు . మావి రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలు .మీరు సంపద అంత దోచుకున్నారు. కుటుంబం అంత అవినీతి మయం. మీకు మతిస్థిమితం కొల్పోయి మాట్లాడుతున్నారు మేరకు ఓటమి భయం పట్టుకుంది. అందుకే బీఎస్పీ తో కూడా పొత్తుకు సిద్ధపడుతున్నారు అంటూ గజ్జల కాంతం మండిపడ్డారు. నోరు ఉన్నది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ వైఖరి గురువింద రీతిని ప్రదర్శిస్తున్నదని దెప్పిపొడిచారు. గౌరవప్రదమైన ప్రత్యక్షంగా ఉండాల్సిన బి ఆర్ ఎస్ నేతలు అడవుల్లో మాట్లాడుతున్నా రని, ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

# ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- టీఎస్ ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం : ఎండీ వీసీ సజ్జనార్
- ఘనంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ అవార్డుల ప్రదానోత్సవం





తెలంగాణ , బ్యూరో ప్రతినిధి: టిఎస్ ఆర్ టిసి ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సీపీఎస్, పీఎఫ్, ఇతర పెండింగ్ విషయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్క రించేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. హైదరాబాద్ లోని టీఎస్ఆర్టీసీ కళాభవన్ లో గురువారం గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్తో పాటు మేడారం జాతరలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు, దసరా లక్కీ డ్రా విజేతలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తో కలిసి 157 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు టీఎస్ఆర్టీసీకి వునాదిలాంటి వారని, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తోన్న సిబ్బందిని గుర్తించి అవార్డులను అందజేసి సన్మానించు కోవడం అభినందనీయమన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో టీఎస్ఆర్టీసీకి సత్ఫలితాలు వస్తున్నాయని, గతంలో నష్టాల్లో ఉన్న సంస్థ ఈ స్కీం వల్ల లాభాల్లోకి వస్తోందని తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని 24 కోట్ల మహిళలు ఇప్పటివరకు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో అత్యుత్తమ విధులు నిర్వహిస్తోన్న మహిళా ఉద్యోగులను అవార్డులు అందజేయాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కి సూచించారు. సంస్థలో మహిళా డ్రైవర్లనూ నియమించుకునే అంశాన్ని పరిశీలించాలన్నారు. మహాలక్ష్మి స్కీం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని, అందుకు ప్రభుత్వ సహకారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త బస్సులకు అనుగుణంగా సంస్థలో నియామకాలు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. టీఎస్ఆర్టీసీ బాగుకోసం ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలను సంస్థ స్వీకరిస్తోందని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. మేడారం మహాజాతరలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారని, భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలనే ఉద్దేశంతో కొందరు డ్రైవర్లు భోజనం కూడా చేయకుండా విధులు నిర్వర్తించారన్నారు. ప్రశాంత వాతావరణంలో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోన్న సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని, రాష్ట్రప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మితో పెరిగిన రద్దీకి అనుగుణంగా మరో 2 వేల కొత్త బస్సుల కొనుగోలుకు సంస్థ ప్లాన్ చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు మహాలక్ష్మి పథకం అమలులో అత్యుత్తమ విధులు నిర్వహిస్తోన్న మహిళా ఉద్యోగులకు అవార్డులు అందజేస్తామని, సంస్థలో మహిళా డ్రైవర్లనూ నియమించుకునే అంశాన్ని పరిశీలిసామని చెప్పారు. గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన రీజియన్లు ఎవనగా మహాలక్ష్మి పథకం అమలుకు ముందు పస్ట్ బెస్ట్ రీజియన్ కరీంనగర్, సెకండ్ బెస్ట్ రీజియన్ మహబుబ్నగర్, థర్డ్ బెస్ట్ రీజియన్ నిజామాబాద్. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత పస్ట్ బెస్ట్ రీజియన్ హైదరాబాద్, సెకండ్ బెస్ట్ రీజియన్ సికింద్రాబాద్, థర్డ్ బెస్ట్ రీజియన్ వరంగల్. ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ వుష్ప, సీఎంఈ రఘునాథరావు, పాల్గొన్నారు.

సూర్య

విజయవాడ
శుక్రవారం
8 మార్చి 2024

4

సంపాదకీయం

editpage@suryaa.com

గత ఏడాది విజయవంతంగా ప్రయోగించిన 'చంద్రయాన్-3' ప్రయోగం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఇస్రో చేపట్టిన మానవ సహిత భారత స్వదేశీ 'గగన్‌యాన్ మిషన్'ను రానున్న మాసాల్లో ప్రయోగించనున్నారనే శుభవార్త మనల్ని గర్వపడేలా చేస్తున్నది. ఇటీవల ఇస్రో చైర్మన్ సోమనాథ్ 2024 ఏడాదిని 'ఇయర్ ఫర్ గగన్‌యాన్'గా నామకరణం చేయడం మనకు గుర్తుంది. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను మూటగట్టుకొని భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వదేశీ అంతరిక్ష యాత్రకు సిద్ధం అవుతున్న నలుగురు భారతీయ వైమానిక దళానికి చెందిన వీర వ్యోమగాములు రోదసి యాత్రలో సఫలం కావాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం ప్రతి భారతీయుడి కనీస తక్షణ కర్తవ్యం అవుతుంది. భారత్ అంతరిక్ష సంస్థ చేపట్టిన తొలి మానవసహిత 'గగన్‌యాన్' రోదసి యాత్రకు ఎంపికైన బృందాన్ని సగర్వంగా దేశ ప్రజలకు పరిచయం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారిని ప్రశంసిస్తూ, 'ఆస్ట్రనాట్ వింగ్స్'ను అలంరింపజేసి మాట్లాడుతూ 'అమృత తరానికి' వీరు నాలుగు శక్తులుగా రూపాంతరం చెంది భరతమాత సగర్వ ప్రతినిధులుగా నిలుస్తున్నారని ప్రకటించడం సముచితంగా ఉన్నది. వ్యోమగాములుగా ఎంపికైన నలుగురిలో ముగ్గురు మాత్రమే అంతిమంగా అంతరిక్ష యాత్ర చేయనున్నారు. తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మానవసహిత 'గగన్‌యాన్' రోదసి ప్రయాణం పూర్తి చేయడం ద్వారా అంతరిక్ష యాత్రల సామర్థ్యం కలిగిన యూఎస్, రష్యా, చైనా దేశాల సరసన త్వరలో భారత్ కూడా చేరనుందనే వార్త మన ఆనందోత్సాహాలకు కారణం అవుతున్నది. 03 ఏప్రిల్ 1984న భారత తొలి వ్యోమగామి రాకేష్ శర్మ రష్యా రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి 7 రోజుల, 21 గంటల 40 నిమిషాల పాటు అంతరిక్షయానం చేసి తిరిగి క్షేమంగా తిరిగి రావడం మనకు ఇంకా గుర్తుంది. అంతరిక్షయానానికి ఎంపికైన 39 - 48 ఏండ్ల వయస్సు ఉన్న నలుగురు వ్యోమగాములకు 2,000 - 3,000 గంటల పాటు గగనయానం

## నాలుగు దశాబ్దాల కల సాకారం స్వదేశీ 'గగనయాన్'

చేసిన విశేష అనుభవం కూడా ఉండడం విశేషం. తొలి స్వదేశీ రోదసి యాత్రకు ఎంపికైన వ్యోమ గాముల్లో కేరళకు చెందిన 48 ఏండ్ల గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ నయ్యార్, చెన్నైకి చెందిన 42 ఏండ్ల గ్రూప్ కెప్టెన్ అజిత్ క్రిష్ణన్, యూపీకి చెందిన 42 ఏండ్ల గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్, లక్నోకు చెందిన 39 ఏండ్ల వింగ్ కమాండర్ శుభాంషు శుక్లా అనబడే అత్యున్నత వృత్తి అనుభవం కలిగిన వ్యోమగాములను ఎంపిక చేసి ఒక ఏడాదికి పైగా కఠోర శిక్షణను రష్యాలో, భారత అంతరిక్ష కేంద్రాల్లో అందిస్తున్నారు. రోదసి యాత్రకు ఎంపికైన వ్యోమగాములు అందరూ సూ-30, ఎంకెఐ, మిగ్-21, మిగ్-29, డోనియర్, హాక్, అన్-32 లాంటి పలు రకాలైన వ్యోమ నౌకలను సమర్థవంతంగా ఆకాశమార్గాన నడిపిన అనుభవం మెండుగా ఉండడంతో వారి ఎంపిక సులభం అయినట్లు తెలుస్తున్నది. ఇస్రో చేపట్టిన స్వదేశీ 'గగన్‌యాన్ మిషన్' ద్వారా ముగ్గురు వ్యోమగాములతో కూడిన మానవ సహిత వ్యోమనౌకలో భూమికి దగ్గరగా 400 కిమీ కక్ష్యలో 3 రోజుల పాటు ప్రయాణించిన అనంతరం భారత సముద్ర జలాల్లో దిగనుంది. మానవ రహిత గగన్‌యాన్-1 తొలి అంతరిక్ష యాత్ర 2024 చివరలో ప్రయోగించడానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ రోదసి ప్రయోగం తర్వాత 2025లో మానవ సహిత గగన్‌యాన్-2 యాత్రను చేపట్టి ఎంపికైన నలుగురు వ్యోమగాముల్లో అంతిమంగా ముగ్గురిని పంపించనున్నారు. గగన్‌యాన్ యాత్రకు సంబంధించిన తొలి ప్రయోగాలు 2006లో ప్రారంభమై 10,000 కోట్ల బడ్జెట్ కేటాయించినప్పటికీ సమయానుకూలంగా విడుదల కాకపోవడంతో కొంత ఆలస్యమై 2018 నుంచి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగి 2024లో ముగిసే విధంగా ప్రణాళికలు వేశారు. మానవ సహిత గగన్‌యాన్ వ్యోమనౌకను 2024 - 25 మధ్య కాలంలోప్రయోగించడానికి సిద్ధం అవుతున్నారు. మానవ సహిత భారత గగన్‌యాన్ మిషన్ ద్వారా సౌరకుటుంబ రహస్యాల గుట్టు విప్పడం, స్వదేశీ రోదసి టెక్నాలజీ రూపొందించడానికి బాటలు పడడం, భవిష్యత్తులో మానవ సహిత అంతరిక్ష యాత్రలు చేసే దేశాలతో జట్టుకట్టి మరికొన్ని అవసర ఆధునిక అంతరిక్ష పరిశోధనలు చేయడం, దేశాభివృద్ధికి ఊతం ఇవ్వగల అంతరిక్ష/పారిశ్రామిక పరిశోధనలు చేయడం, అంతరిక్ష రంగంలో ఉద్యోగ కల్పన ద్వారా మానవ వనరుల అభివృద్ధి, భారత యువత దృష్టిని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో సృజన/విలక్షణ ప్రయోగాలకు ద్వారాలు తెరవడం, ప్రపంచ శాంతి/భద్రతకు చేయూతనివ్వడం, ప్రపంచ దేశాల్లో భారత అంతరిక్ష రంగ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని రుజువు చేయడం, మానవ జీవనం సులభతరం చేయడం, మానవ సహిత రోదసి యాత్ర చేసిన ప్రపంచ దేశాలజాబితాలో చోటు దక్కించుకోవడం జరుగుతుంది. నాలుగు దశాబ్దాల ఇస్రో సుదీర్ఘ ప్రయాణంలో మనదైన స్వదేశీ రాకెట్, మనదైన కౌంట్‌డౌన్, మనదైన శుభ సందర్భంలో మానవ సహిత భారత వ్యోమనౌక అంతరిక్షయానం చేయడానికి ఉవ్విళ్లూరడం ఆనందదాయకం. 1,800 కోట్ల నిధులతో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన శ్రీహరికోట 'పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ, మహేంద్రగిరి ఇస్రో కేంద్రంలో 'సెమీ-క్రయోజెనిక్ ఇంటిగ్రేటెడ్ ఇంజన్ అండ్ స్టేజ్ టెస్ట్ ఫెసిలిటీ', తిరువనంతపురం విఎస్ఎస్‌సి కేంద్రంలో 'ట్రైసోనిక్ విండ్‌టనెల్' ప్రాజెక్టులతో మానవ సహిత భారత రోదసి యాత్రలు కొత్తపుంతలు తొక్కనున్నాయి. యువతలో శాస్త్రీయ జిజ్ఞాసను పెంచుతూ, 21వ శతాబ్దంలో బలమైన అంతరిక్ష అంతర్జాతీయ శక్తిగా ఎదుగుతూ, 2035 నాటికి రోదసిలో అంతరిక్ష కేంద్రం సిద్ధం చేసే దిశగా భారత అంతరిక్ష రంగం సఫలం కావాలని విశ్వసిద్దాం, మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుందాం.



# అధికార వికేంద్రీకరణ ఎక్కడ?

■ మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యం ఎప్పటికి ■ పంచాయతీల అధికారాలను సచివాలయాలకు కట్టబెట్టిన వైనం ■ అసలు . సచివాలయ వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని తేల్చిన కాగ్ ■ స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న 40వ రాజ్యాంగ అధికరణ తుంగలోకి ■ నిధులు, విధులు, వారి అధికారాలను లాగేసుకుంటున్న తీరు

మన్నవ సుబ్బారావు
:9949777727

స్థానికంగా మనల్ని మనం పరిపాలించుకుంటూ స్వయం పోషకంగా, స్వయం సమృద్ధిని సాధించడమే స్థానిక స్వపరిపాలన. మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామస్వరాజ్యం రావాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలి. గ్రామసభలను ఏర్పాటుచేసుకుని స్థానికంగా ఉన్న ప్రజలందరూ స్థానిక సమస్యలు గురించి చర్చించుకుని వాటిని గ్రామ పంచాయతీల ద్వారా పరిష్కరించుకునే వారు. ఇప్పుడు ఆ అవకాశాన్ని సచివాలయాలకు కట్టబెట్టారు. గ్రామ, వార్డు సచివాలయాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసి స్థానిక సంస్థలకు సమాంతరంగా నడిపిస్తోంది. పైగా పంచాయతీలకు ఉన్న అధికారాలను సచివాలయాలకు కట్టబెట్టారు. సచివాలయ వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని కాగ్ కూడా స్పష్టం చేసింది.

స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాలని 40వ రాజ్యాంగ అధికరణ సూచిస్తోంది. 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు అనేకమైన అధికారాలు కట్టబెట్టడం జరిగింది. పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ప్రతిఏటా కేటాయించేవారు. ఇప్పుడు ఆ నిధులను దారిమళ్లించారు. ఫైనాన్స్ కమిషన్ నిధులను గ్రామ పంచాయతీలకు తెలియకుండా ఎలా ఖర్చు చేస్తారని సర్పంచ్ లు వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టారు. పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారుల మరమ్మతుల వంటి పనులకు ఉపయోగించాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దిగమింగింది. చివరకు ఉపాధి హామీ నిధులను సైతం దుర్వినియోగం చేశారు. పంచాయతీలకు రావాల్సిన నిధుల కోసం సర్పంచ్ లు, స్థానిక సంస్థల ప్రతినిధులు ఆందోళన చేపట్టినప్పటికీ ఆ ఉద్యమాలను ప్రభుత్వం కర్కశంగా అణిచివేశారు.

ఒకవైపు అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ ఊదరగొడుతున్న జగన్ రెడ్డి మరోవైపు నిధులు, విధులు, వారి అధికారాలను లాగేసుకుంటున్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయితీలకు ఒక్క పైసా ఇవ్వకపోగా 14,15 వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులు రూ.7,600 కోట్లు గుంజుకున్నారు. జనరల్ ఫండ్స్ 12,918 సర్పంచుల అకౌంట్ల నుంచి 4 వేల కోట్లు కలుపుకుని మొత్తం రూ11,600 కోట్లు లాగేసుకొని రాజ్యా%శీ%గ ఉల్లంఘనకు పాల్పడ్డారు. పంచాయితీల నిధులు నుంచి ఒక్క రూపాయి ఖర్చు పెట్టాలన్నా ఆ పంచాయితీ తీర్మానం అవసరం. కానీ జగన్ ప్రభుత్వం సర్పంచ్ లకు తెలియకుండా, వారి అనుమతి లేకుండా, పీడీ అకౌంట్లలోని పంచాయితీ నిధులను గోల్ మాల్ చేశారు.

పంచాయితీల అభివృద్ధికి 70 శాతం పైగా ఆర్థిక సంఘం నిధులు మరియు గ్రామాల్లో పన్నులు ద్వారా వచ్చే వచ్చే ఆదాయంపైనే ఆధార పడుతున్నాయి. తమ ఖాతాల్లో వున్న నిధులను బట్టి పంచాయతీలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్ణయించి అమలు చేస్తుంటాయి. వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. పేరుకే సర్పంచులుగా ఉన్నామని నిధులు లేక కనీసం వీధి దీపాలు కూడా వేయించలేని దీనస్థితిలో ఉన్నామని సర్పంచులు వాపోతున్నారు. పన్నుల రూపంలో వసూలు చేసుకొన్న నిధులు కూడా లాగేసుకోవడంతో సర్పంచులు ఆందోళన బాట పట్టారు. గ్రామ వాలంటీరుకు ఉన్న విలువ కూడా సర్పంచులకు లేకుండా చేశారని వారు ఆవేదన చెందుతున్నారు. వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చి రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాశారు.

గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా ఇవ్వాల్సిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్, మైనింగ్ సెస్, వృత్తి పన్ను, తలసరి గ్రాంట్, నీటి తీరువా పన్ను, ఇసుక,మైనింగ్ పై వచ్చే ఆదాయాలు వేల కోట్లు ఎగవేశారు. 73 వ రాజ్యా%శీ%గ సవరణకు వ్యతిరేకంగా జీవో నెం.2 తీసుకొచ్చారు. ఈ జీవోను హైకోర్టు నిలుపదల చేసింది. ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ పథకం కింద విడుదల చేసిన రూ.300 కోట్లను దారిమళ్లించారు. అప్పులు తేవడం, ఆస్తులు అమ్మేయడం, తాకట్టు పెట్టడం, నిధులు గుంజుడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటుచేసి వాటికి సలహాదారులను నియమించింది.

స్థానిక సంస్థలకు నిధులు, అధికారాలు ఇవ్వకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ఎలాసాధ్యం? 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించిన ఆర్టికల్ 243జీ, 243డబ్ల్యూలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. రాజ్యాంగంలో 11,12 షెడ్యూళ్లను కూడా జగన్ ప్రభుత్వం చెత్త బుట్టలో వేసింది. స్థానిక సంస్థల స్వయంపాలన కోసమే ఈ షెడ్యూళ్లను తెచ్చారనే కనీస పరిజ్ఞానం కూడా జగన్ రెడ్డికి లేదు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల మధ్య విభజించడానికి ఆర్టికల్ 243-1(పిఆర్), ఆర్టికల్ 243 వై(అర్బన్ బాడీస్)లను కూడా గాలికి వదిలేశారు.

వాలంటీర్లతో స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడం అప్రజాస్వామికం. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా ఎగ్గొట్టి గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధిని కాలరాయడం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం. గ్రామీణ, పట్టణ ప్రజలపై మోయలేని భారాలు వేశారు. చెత్తపన్ను, మరుగుదొడ్ల పన్ను, తాగునీటి పన్నులువేసి గ్రామీణ ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారు. నిధులు,విధులు లేకుండా, నిర్వహణ స్వేచ్ఛ లేకుండా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎలా సాధ్యం? గ్రామ పంచాయితీలు నిర్మించుకున్న పంచాయితీ భవనాలను సచివాలయాలుగా మార్చారు. పంచాయితీ నిధులను సచివాలయాల నిర్వహణకు వినియోగించుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ లకు అధికారం ఎటూ లేదు.. కనీసం గౌరవం కూడా లభించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.

మహిళలను, బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములు కాకుండా దూరంపెడుతూ సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కారు. పైగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులపై దాడులు చేస్తూ వారిపై పెత్తనం చెలాయిస్తున్నారు. వైసీపీ పాలన ఆసాంతం ఉల్లంఘనల మయమే. ఇలాంటి నిర్వాకాలతో అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామనడం విడ్డురంగా వుంది. సబ్ ప్లాన్ ల కింద బలహీనవర్గాల నివాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగించాల్సిన నిధులన్నీ దారిమళ్లిస్తున్నారు. జగన్ రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పంచాయితీలను బలిచేస్తున్నారు. అభివృద్ధి ఎటూ లేదు.. కనీసం పాలనా వికేంద్రీకరణనైనా చిత్తశుద్ధితో అమలుచేయకపోతే రాజ్యాంగం సంక్షోభంలో పడుతుంది. రాష్ట్రంలో సర్పంచులు, జిల్లా, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు అందరూ మేల్కోవాలి. వారి హక్కుల కోసం మరిన్ని ఉద్యమాలు చేపట్టాలి. పంచాయితీల అకౌంట్ల నుంచి లాక్కున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జమచేయాలి. స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రజలు చైతన్యవంతమై బాపూజీ కలలుకన్న గ్రామస్వరాజ్యాన్ని కాపాడుకోవాలి. స్థానిక సంస్థలను నిర్వీరం చేస్తున్న జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.

# నినాదంగానే మిగిలిన బిసిల రాజ్యాధికారం

■ నేటికీ సామాజిక ఆర్థిక రాజకీయ 'పంపిణీ న్యాయం అందని ద్రాక్షే ■ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు అన్యాయం చేస్తున్నారు ■ ఎం 'బి 'సి లు కులవృత్తి దారులు చట్ట సభల్లో ప్రవేశించలేనిస్థితి ■ ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం గీటురాయా? ■ లోక్ సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బి సి లకు టికెట్లు ఇవ్వాలి

నేదునూరి కనకయ్య
9440245771



నేటికీ సామాజిక ఆర్థిక రాజకీయ 'పంపిణీ న్యాయం అందని ద్రాక్షే ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు అన్యాయం చేస్తున్నారు ఎం 'బి 'సి లు కులవృత్తి దారులు చట్ట సభల్లో ప్రవేశించలేనిస్థితి ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం గీటురాయా? లోక్ సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బి సి లకు టికెట్లు ఇవ్వాలి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికి జనాభాలో 50శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక ఆర్థిక రాజకీయ 'పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బి' సి లకు స్వల్పకాలిక జనాకర్షణ పథకాలు ప్రకటించి ఉచితాల ఊహా లోకంలో ముంచెత్తి మాయా మాటల హామీల గుప్పిట్లో పెట్టుకోవడం సాంప్రదాయమైంది . పథకాల కు ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకిలోకి తోచి అయోమయ విషవలయంలోకి నెట్టి వేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. సంతుష్టీకరణ జిమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది. రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడే బి 'సి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బి'సిల పట్ల వివక్ష పాటించడం వల్ల ఎంబిసిలు కులవృత్తి దారులు చట్ట సభల్లో ప్రవేశించలేనిస్థితి నెలకొన్నది. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ అభ్యర్థులుగా బి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ ప్రతి పక్ష పార్టీల రాజకీయ విధానమైంది.గెలుపు గుర్రాల పేరున జాతీయ' ప్రాంతీయ 'ఉప ప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు 'స్కాం వీరులకు 'మాఫియా డాన్ లకు 'రియల్ వ్యాపారులకు పెట్టుబడి దారులకు వ్యాపార వాణిజ్య వేత్తలకు'బీ కార్పొరేట్ వేత్తలకు 'నేరచరితులకుటికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల రాజకీయ రంగం వాణిజ్య పరమై అవినీతి మయంమైంది .రాజకీయాల్లో బి 'సి లు అంటరాని వారుగ పరిగణించే ధోరణులు ప్రభలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను. ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం అగ్రవర్ణ కుల ప్రభావం గీటురాయికావడంగమనార్హం. దేశ జనాభాలో10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో అల్ప సంఖ్యాక జనాభా వున్న వారు రాజ్యాధికారాన్ని చెలాయిస్తూ పాలకులుగ చెలామణి అవుతున్నారు .అధిక జనాభా కలిగిన బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా వున్న విచిత్ర స్థితి దాపురించింది ఈ స్థితి సామాజికఆర్థికఅసమానతలకు దారితీసింది. జనాభాలో దాదాపు 56 శాతం వున్న బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు.కనీస వసతులు లేక దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారు విద్య' వైద్య సౌకర్యాలు 'అవస్థాపన సౌకర్యాలు అందుబాటులో లేక పేదరికం' నిరుద్యోగం నిరక్షరాస్యత' అల్ప పౌష్టికాహారం' అనారోగ్యం సమస్యల్లో కొట్టు మిట్టాడుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా' సమానత్వం' సౌభ్రాతృత్వం 'సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం 'సామాజిక సమానత్వం' సమైక్యత సమగ్రత 'ఆర్థిక సమానత్వం సౌభ్రాతృత్వం ప్రగతి పురోగతి సాధ్యమై అభివృద్ధి జరుగుతుందని సామాజిక ఆర్థిక వేత్తలు అభిప్రాయ పడ్డారు .

లికేంద్ర ప్రభుత్వ గణాంకాలు 'బి'ఎల ప్రాతినిధ్యంలి దేశంలో బిసి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు' రాజకీయ హక్కులు భద్రత' రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ లో రాజకీయ రంగములో బి'సిల ప్రాతినిధ్యం14 శాతం దాట లేదని వెల్లడించింది.

కేంద్రమంత్రి వర్గంలోరాష్ట్ర మంత్రివర్గంలో లోక సభ రాజ్యసభరాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి ల ప్రాతినిధ్యం పై జరిగిన సర్వేలో ఆసక్తి కరమైన అంశాలు వెళ్ళడైనాయి. దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సిలకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించక పోవటం వల్ల బిసిల సంక్షేమం అభివృధి ఆశించిన మేరకు జరుగలేదు. 75 యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక 'ఆర్థిక రాజకీయ' పంపిణీ న్యాయం బి 'సిలకు జరుగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు అన్ని రంగాల్లో బి 'సి లకు అన్యాయం జరిగడం శోచనీయం. లిబి 'సి'లు అన్నిరంగాల్లో నిర్లక్ష్యంలి రాజ్యాంగంలో చట్ట సభలకు ఎసీ' ఎస్టీ లకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టక అణిచివేశారు.దేశంలో ఉద్యోగ రంగములో బి 'సి ల వాటా 9 శాతం పారిశ్రామిక రంగములో బి 'సి ల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బి 'సి ల వాటా 5 శాతం దాటలేదు. ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత 'తాడిత 'దళితఉపేక్షిత 'వర్గాలను సామాజిక' ఆర్థిక రాజకీయ 'వైద్య :విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో పీడిత కులాలను అణిచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విద్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది.లిబి'సి సాధికారిత అధ్యయన కమిటీలి కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్ల స్వాతంత్ర కాలములో దేశ జనాభాలో 56 శాతం వున్న బి' సి ల రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి 'సి లు ఎదుర్కొంటున్న సమస్యల మీద బి 'సిల అభివృధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల పలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బి 'సి ల సాధికారిత .పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి .




విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181

# బీఆర్ఎస్ బీఎస్పీ పొత్తు వర్కౌట్ అవుతుందా?

■ బీఎస్పీతో పొత్తు బలమా? బలహీనతా? ■ బలంలేని బీఎస్పీతో పొత్తు బీఆర్ఎస్‌కు కలసి వస్తుందా? ■ గతంలో టిడిపితో పొత్తుతో ఫెయిల్ అయిన టిఆర్ఎస్ ■ అధికారం పోతేనే పొత్తు గుర్తుకు వస్తుందా? ■ కేసీఆర్ మరో వ్యూహాత్మక తప్పిదం చేస్తున్నారా ? ■ బీఎస్పీ పొత్తుతో బీఆర్ఎస్ భవితవ్యం ప్రశ్నార్థకమే

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పడిన టిఆర్ఎస్ తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారాన్ని కోల్పోయి పొత్తుల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2001లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏకైక ఏజెండాగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తో పొత్తు పెట్టుకొని అధికారంలో పాలుపంచుకుంది. తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుండా కాంగ్రెస్ దాచారం చేస్తుందంటూ ప్రభుత్వంలో నుండి బయటకు వచ్చిన టిఆర్ఎస్ 2009 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపితో పొత్తు పెట్టుకుని ఘోర పరాజయం పాలై 10 సీట్లకే పరిమితమైంది. ఆ తదుపరి జరిగిన ఉద్యమ స్వరూప రూపురేఖలతో టీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరింది. 2014 ఎన్నికల్లో 119 సీట్లలో 63 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చింది. 2018 ముందస్తు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ 80 స్థానాలకు పైగా సీట్లు సాధించి మూడోసారి అధికారంలోకి వస్తామని ఇటీవల జరిగిన ఎన్నికల్లో కేవలం 39 సీట్లకే పరిమితమైంది. అధికారం కోల్పోవడంతో ఇటు కాంగ్రెస్ అటు బిజెపిలపై విమర్శలు చేస్తూ లౌకికవాదం పేరుతో బిఎస్పీతో జత కట్టింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీఎస్పీ కలిపి పోటీ చేయనున్నాయని కేసీఆర్, ఆర్ఎస్‌పీ ఇద్దరూ సంయుక్త ప్రకటన చేశారు. పొత్తుకు సంబంధించిన విధివిధానాలను త్వరలో వెల్లడిస్తామని నేతలిద్దరూ ప్రకటించారు. కేసీఆర్ ఆపరేషన్ తర్వాత రెస్ట్ తీసుకుంటున్న సమయంలోనే ఆయన లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించారు. లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యంగా పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, వరంగల్ ఎస్సీ రిజర్వ్ స్థానాలను కాంగ్రెస్, బీజేపీలకు దక్కకుండా చేయాలనే ప్రణాళిక రూపొందించుకున్నట్టు తెలుస్తోంది. నాగర్‌కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి తనయుడు భరత్ ప్రసాద్‌కు బీజేపీ టికెట్ ఇప్పించుకున్నారు. అక్కడ పొత్తులో ఆర్ఎస్‌పీని బరిలో దిగుతున్నారు. పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేయడం దాదాపుగా ఖరారైనట్టే. ఈ నియోజకవర్గ పరిధిలోని రామగుండం, పెద్దపల్లి, ధర్మపురి, మంథని, చెన్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లిలలో బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు తోడు ఎస్సీ మాదిగ సామాజికవర్గ ఓట్లు కీలకం కానున్నాయి. ఇక్కడ చెన్నూరు, బెల్లంపల్లి ఎస్సీ నియోజకవర్గాలు. బీఎస్పీ పొత్తు ద్వారా ఆ సీటును సునాయసంగా గెలుచుకోవాలన్నది కేసీఆర్ ఆలోచనగా చెబుతున్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ తనయుడు వంశీ పోటీ చేస్తారని టాక్ వినిపిస్తున్నది. పార్టీ మారిన వెంకటేశ్ నేతకు, వివేక్‌లకు ఇద్దరికీ ఆ సీటు గెలువడం ద్వారా షాక్ ఇవ్వాలని కేసీఆర్ యోచిస్తున్నారు. కేసీఆర్ అపర రాజకీయ చాణక్యుడు. విజయాలు వచ్చినప్పుడల్లా ఆయనను అందరూ ఇలాగే పొగిడారు. కానీ ఓడిపోయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలన్నీ ఇంత సిల్లీగా ఉంటున్నాయేంటి అనే అనిపిస్తున్నాయి. తాజాగా బీఎస్పీతో పొత్తు విషయంలో కేసీఆర్ చేసిన ప్రకటన ఇలాగే ఉంది. బీఎస్పీతో పొత్తు పెట్టుకుంటే బీఆర్ఎస్‌కు కలిసి వచ్చేదేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నాగర్ కర్నూలు సిట్టింగ్ సీటును బీఎస్పీకి కేటాయిస్తున్నారు. ప్రతిగా బీఎస్పీ బీఆర్ఎస్‌కు ఎంత మేలు జరుగుతుందన్న దానిపై మాత్రం స్పష్టత లేదు. అదేవిధంగా వరంగల్ లోకసభ పరిధిలో స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి స్థానాలున్నాయి. వీటిలో స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్ స్థానాలు. అలాగే ఇటీవల బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ప్రభావం వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఉంటుందని సమాచారం. ఈ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజవర్గాల్లోనూ బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ మినహా మిగిలిన అన్నిస్థానాల్లో ఓడిపోయింది. అయినా పార్టీకి పట్టున్నది.ఇక్కడ కూడా కాంగ్రెస్, బీజేపీలకు చెక్ పెట్టాలనే యోచనలో కేసీఆర్ ఉన్నారు. ఈ స్థానంతో పాటు మహబూబాబాద్, ఖమ్మం లోక్‌సభ స్థానాలను దక్కించుకోవాలనే కృతనిశ్చయంతో కేసీఆర్ ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు అసలు పొత్తులు అవసరం లేదని ప్రజలతోనే పొత్తులు ఉంటాయని కేటీఆర్ గర్వంగా చెప్పేవారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని గుర్తించి వారిని ప్రగతి భవన్ కు పిలిచి సకల మర్యాదలు చేసి పొత్తులకు ఒప్పించారు. ఇప్పుడే కాదు అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లోనూ కలిసి పని చేద్దామని చెప్పారు. మునుగోడు ఉపఎన్నికల్లో గెలిచిన తర్వాత కమ్యూనిస్టులకు హ్యాండిచ్చారు. నిజానికి కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుని ఉంటే ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో అంత ఘోరపరాజయాలు వచ్చేవి కావేమో ఆ పార్టీకి కమిటెడ్ ఓటర్లు ఉన్నారు. కానీ అప్పుడు పొత్తులతో పని లేదని గట్టిగా చెప్పారు. మరోవైపు బీఎస్పీ పరిస్థితి రోజు రోజుకు తీసికట్టుగా మారుతోంది. స్వరాష్ట్రం ఉత్తరప్రదేశ్ లోనే ఉనికి కష్టంగా ఉంది. అలాంటి పార్టీ తెలంగాణలో కూడా పెద్దగా బలం చూపించలేదు. బీఎస్పీతో పొత్తు వల్ల బీఆర్ఎస్‌కు కలసి వచ్చేదేంటి అంటే వచ్చేదేమీ లేదు పోయేదే ఎక్కువ అని లెక్కలు చూస్తే అర్థమవుతుంది. బీఎస్పీకి తెలంగాణలో ఎప్పుడూ బలం లేదు. ఇతర పార్టీల్లో టిక్కెట్లు దొరకని వారు బీఫాంలను బీఎస్పీ వి తెచ్చుకుని పోటీ చేస్తూంటారు. ఇలా ఒకరిద్దరు గెలిచి ఇతర పార్టీల్లో చేరిపోతూంటారు. అయితే ఐపీఎస్ పదవికి రాజీనామా చేసిన తర్వాత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరి పగ్గాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. బీఎస్పీని అన్ని స్థానాల్లో పోటీకి నిలబెట్టారు. కానీ బీఎస్పీకి కనీస బలం లేదని ఎన్నికల్లో తేలిపోయిది. ఆ పార్టీకి మొత్తం మీద ఒకటిన్నర శాతం ఓట్లు కూడా రాలేదు. మొత్తంగా మూడు లక్షల 20వేల ఓట్లు వచ్చాయి. అందులో లక్ష ఓట్లు సిర్పూర్‌లో పోటీ చేసిన ప్రవీణ్‌కు పటాన్ చెరులో పోటీ చేసిన నీలం మధుకు వచ్చాయి. మిగతా 117 మంది అభ్యర్థులు వచ్చింది రెండు లక్షల ఓట్లే. అంటే ఒక్క నియోజకవర్గంలో కూడా పట్టుమని రెండు వేల ఓట్లు లేవు. మరి ఇలాంటి పార్టీతో రాజకీయంగా బీఆర్ఎస్‌కు వచ్చే లాభమేంటి అంటే ఏమీ ఉండదని అనుకోవచ్చు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఒకటి, రెండు శాతం ఓట్ల తేడానే ఉందని బీఆర్ఎస్ విశ్లేషించుకుంది. ఆ రెండు శాతం ఓట్లు బీఎస్పీ ద్వారా వస్తాయని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కానీ లెక్కలు అలా లేవు.సెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడ పైనే చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం బీఆరెస్ మాజీ ఎమ్మెల్యేలు, సిటింగ్ ఎంపీలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్, బీజేపీలలో చేరుతున్నారు. పలువురు సిటింగ్ ఎమ్మెల్యేలు ఆ రెండు పార్టీలతో టచ్‌లో ఉన్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైతే నిత్యం బీఆరెస్‌ను వీడుతూనే ఉన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్ ఒకటి రెండు సీట్లకే పరిమితమైనా ఒక్క సీటు గెలవకపోయినా ఆ పార్టీ మరింత సంక్షోభంలో పడవచ్చంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అప్పుడు రానున్న రోజులలో స్థానిక సంస్థలలో బీఆరెస్ నుంచి మరింతగా వలసలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. బీఆరెస్, బీఎస్పీ మధ్య పొత్తును తెలంగాణ ప్రజలు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్‌కు దూరమైన ఎస్సీ, ఎస్టీలు ఎంత మేరకు స్వాగితిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. బీఆరెస్‌ను వ్యతిరేకించిన ఆ వర్గం ఓటర్లలో ఆరెస్పీ పట్ల సానుకూలతతో యువత కొంత మేరకు బీఎస్పీకి ఓటు వేసినా ఆ వర్గాల సంప్రదాయ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. వారు అప్పుడే బీఆర్ఎస్‌కు ఓటు వేసే పరిస్థితి ఉండదు. ఎలా చూసినా బీఆర్ఎస్ చీఫ్ రాజకీయం తేలిపోతుంది. ఎలా చూసినా బీఎస్పీతో పొత్తుల వల్ల కొన్ని సీట్లలో పోటీ చేయకపోవడం తప్ప మరో ఉపయోగం ఉండే అవకాశాలు కల్పించడం లేద నేది ఎక్కువ మంది భావన. ఇటీవల బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని లెక్క చేయాల్సిన అవసరం లేదని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపితోనే మనకు పోటీ ఉంటుందని పార్టీ శ్రేణులకు ధైర్యం నూరి పోశారు. అయితే తాజాగా స్టేట్ బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో సమావేశమై తాజా పొత్తు ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. అయితే అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లోనైనా ఉనికి చాటుకునే ప్రయత్నంలో భాగంగా బీఎస్పీతో పొత్తు తప్పదని ఆ పార్టీ శ్రేణులు ప్రకటిస్తున్నారు. బీఎస్పీతో బీఆర్ఎస్పీ చెలిమి ఎంతవరకు సక్సెస్ అవుతుందో తేలాలంటే మరికొన్ని నెలలు ఎదురుచూడాల్సిందే.



# దేనికైనా సిద్ధమే

● సవాళ్లు ఏ రూపంలో ఎదురైనా ధీటుగా ఎదుర్కొంటాం

● భారత్ సిద్ధంగా ఉంది: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ఢిల్లీ: సరిహద్దులో భిన్న సవాళ్లు ఎదురవుతోన్న వేళ.. వాటికి పదునైన జవాబు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. సవాళ్లు ఏ రూపంలో ఎదురైనా దీటుగా స్పందిస్తుందన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ నిర్వహించిన డిఫెన్స్ సమ్మిట్‌లో మాట్లాడిన ఆయన.. శాంతి సమయంలోనూ యుద్ధానికి సంసిద్ధతతో ఉండాలన్నారు. చైనా సరిహద్దులో కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు చోటుచేసుకుంటోన్న వేళ రక్షణమంత్రి ఈ విధంగా స్పందించారు. భూ, గగనతల, సముద్ర మార్గం.. ఇలా ఏవైపు నుంచి భారత్పై దాడి చేసినా మన దళాలు సరైన విధంగా స్పందిస్తాయి. మనం ఎవ్వరి భూభాగాన్ని ఆక్రమించలేదు. కానీ, ఎవరైనా మనపై దాడి చేస్తే దీటుగా సమాధానం చెప్పగల స్థితిలో ఉన్నాం. భారత్పై ఎవరైనా కన్నెర్ర చేసి.. తప్పించుకునే పరిస్థితి లేదు అని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. గల్వాన్లో చైనా బలగాలతో చోటుచేసుకున్న ఘర్షణలో భారత సైన్యం చూపించిన తెగువను ప్రస్తావించిన ఆయన.. మనది ప్రస్తుతం బలహీన దేశం కాదన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రక్షణ రంగానికి మరింత ప్రాధాన్యత పెంచామని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, భారత్లో తయారీతోపాటు సైన్యం ఆధునికీకరణపై దృష్టి పెట్టామన్నారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను తీసుకొచ్చామని అన్నారు.

## ఆర్టికల్ 370పై కాంగ్రెస్
# తప్పుదోవ పట్టిస్తోంది

● 370 రద్దుతో హిమాలయం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోంది ● అభివృద్ధిలో జమ్మూ-కశ్మీర్ సరికొత్త శిఖరాలను తాకుతోంది ● రూ.6,400 కోట్ల విలువైన 53 ప్రాజెక్టులు జాతికి అంకితం

● అన్ని రికార్డులు బ్రేక్ చేసి పర్యాటక రంగం దూసుకుపోతుంది

● నెక్స్ మిషన్ వెడ్‌ఇన్ ఇండియాని వెల్లడించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



శ్రీనగర్: ఆర్టికల్ 370 ) రద్దు అనంతరం జమ్మూ-కశ్మీర్ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తద్వారా అభివృాఎద్ధిలో ఈ ప్రాంతం సరికొత్త శిఖరాలను తాకుతోందని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం తొలిసారి కశ్మీర్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. బక్షీ స్టేడియంలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఒక్క జమ్మూ-కశ్మీర్నే కాదు, యావత్ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని దేశానికి కిరీటంగా అభివర్ణిస్తూ.. రైతుల సాధికారత, పర్యటక అవకాశాలు వికసిత జమ్మూ-కశ్మీర్ నిర్మాణానికి బాటలు వేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులకు ముందస్తుగా మహాశివరాత్రి, రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. మోదీ పర్యటనను పురస్కరించుకుని కశ్మీర్ లోయలో ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించారు. స్థానికంగా భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు.. వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దు తరవాత తొలిసారి జమ్ముకశ్మీర్లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ మొత్తం 53 ప్రాజెక్టకు ప్రారంభించారు. మొత్తం రూ.6,400 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టను జాతికి అంకితం చేశారు. శ్రీనగర్లోని బక్షి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వీటిని ప్రారంభించారు. వికసిత్ భారత్ వికసిత్ జమ్ముకశ్మీర్ అజెండాతో ఈ సభను ఏర్పాటు చేసింది బీజేపీ. ఈ సభలో జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా ఉన్నారు. అంతకు ముందు ప్రధాని మోదీ లోకల్ ప్రొడక్ట్స్ ఎగ్జిబిషన్ని సందర్శించారు. కశ్మీర్లో పర్యాటక రంగంపై దృాఎష్టి సారించిన మోదీ సర్కార్ స్వదేశ్ ధర్శన్ లో భాగంగా రూ.1,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్ని ప్రారంభించారు.

ప్రసాద్ స్కీమ్ని లాంచ్ చేశారు. ఇదే కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికి ప్రభుత్వ ఉద్యోగులకు అపాయింట్మెంట్ లెటర్స్ అందించారు ప్రధాని నరేంద్ర మోదీ. అంతే కాదు. పలు పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. రైతులు, వ్యాపారులతోనూ ముచ్చటించారు. ఉద్యోగావకాశాలపై స్థానిక యువతతో ముఖాముఖి మాట్లాడారు. జమ్ముకశ్మీర్లో అభివృద్ధి ప్రాజెక్ట్ను ఇవాళ జాతికి అంకితం చేసుకున్నాం. జమ్ముకశ్మీర్ అభివృద్ధి అనేది మాకు ఎప్పటికీ ప్రాధాన్యతే. ఎన్నో ఏళ్ల పాటు ఇక్కడి ప్రజలు ఎలాంటి పురోగతికి నోచుకోలేదు. దేశమంతా పథకాలు అమలైనా ఇక్కడి ప్రజలు మాత్రం చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ ఇప్పుడా పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ ఇక్కడి ప్రజల్ని తప్పుదోవ పట్టించింది. ఆర్టికల్ 370 పైనా ఇదే విధంగా తప్పుడు ప్రచారం చేసింది అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ ఇదే సభలో కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధాని మోదీ. తన నెక్ట్స మిషన్ వెడ్ ఇన్ ఇంబియా అని వెల్లడించారు. డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేసుకునే వాళ్లు జమ్ముకశ్మీర్లో పెళ్లి చేసుకోవాలని సూచించారు. జమ్ముకశ్మీర్లో ఇప్పటికే జి20 సదస్సు జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పుడు నా దృాఎష్టి అంతా వెడ్ ఇన్ ఇంబియా మిషన్ పైనే. పెళ్లి చేసుకోవాలనుకునే వాళ్లు జమ్ముకశ్మీర్కి రావాలి. ఇక్కడే పెళ్లి చేసుకోవాలి. ఒకప్పుడు టూరిజం రంగ ప్రస్తావన వస్తే జమ్ముకశ్మీర్లో ఏముందిలే అని కొట్టి పారేసేవారు. కానీ...ఇప్పుడు అన్ని రికార్డు బ్రేక్ చేసి పర్యాటక రంగం దూసుకుపోతోంది. గతేడాది 2 కోట్ల మందికి పైగా పర్యాటకులు జమ్ముకశ్మీర్కి వచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు ఇక్కడికి వస్తున్నార అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ

## ఈ ఎన్నికలు దేశ 25 ఏళ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి

ఇండియా గ్లోబల్ ఫోరమ్ ఎన్‌ఎక్స్‌టి10 సమ్మిట్‌లో అమిత్ షా



దేశంలో రాబోతున్న సార్వత్రిక ఎన్నికలు 25 ఏళ్ల దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇండియా గ్లోబల్ ఫోరమ్ 'ఎన్ఎక్స్టి 10' సమ్మిట్ ముంబయిలో జరగ్గా.. అందులో అమిత్ షా పాల్గొన్నారు. ఈ వార్షిక పెట్టుబడి సదస్సు ఎన్ఎక్స్టి 10లో మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా రాబోయే సార్వత్రిక ఎన్నికల ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ఎన్నికలు ఆయా దేశాలకు వచ్చే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తుండగా.. భారతదేశంలో జరగబోయే ఎన్నికలు మన దేశానికి రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృాఎత్వంలోని ప్రభుత్వం రాబోయే దశాబ్దపు విజన్పై ఎంతో కచ్చితత్వంతో ఉందని అమిత్ షా అన్నారు. గత పదేళ్లలో చేపట్టిన ఆర్థిక, చట్టపరమైన, సామాజిక సంస్కరణలను అమిత్ షా గుర్తు చేశారు. గత దశాబ్ద కాలంలో ప్రధాని మోదీ వివిధ రంగాలలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోయే వేళ.. వచ్చే ఐదేళ్లలో తీసుకునే నిర్ణయాలే భారతదేశ స్థితిని నిర్ణయిస్తాయని అన్నారు.

# బెంగాల్‌లో మహిళలంతా సురక్షితమే

## కోల్‌కతాలో మమతా భారీ ర్యాలీ



కోల్కతా: పశ్చిమ బెంగాల్ లో మహిళలంతా సురక్షితమేనని సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. పెద్దఎత్తున మహిళలతో గురువారం కోల్కతాలో నిర్వహించిన ప్రదర్శనకు దీదీ నాయకత్వం వహించారు. సందేశ్ఖాలీ ఘటనల విషయంలో టీఎంసీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ( ) విరుచుకుపడిన మరుసటిరోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆడబిడ్డలకు రక్షణ కల్పించే విషయంలో విఫలమైన బెంగాల్ ప్రభుత్వం.. దానిపై బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని ప్రధాని మోదీ విమర్శించిన విషయం తెలిసిందే.

బెంగాల్లో మహిళలపై హింస జరుగుతోందని నిన్న కొంతమంది భాజపా నాయకులు ఆరోపించారు. మణిపుర్లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు వారు ఎక్కడికెళ్లారు? హాథ్రస్లో ఒక అత్యాచార బాధితురాలి మృాఎతదేహానికి బలవంతంగా అంత్యక్రియలు నిర్వహించినప్పుడు ఎక్కడున్నారు? బిల్కిస్ బానోని మరిచిపోయారా? అంటూ మమతా విమర్శలు గుప్పించారు. తమ రాష్ట్రంలో అతివలు అత్యంత సురక్షితంగా ఉన్నారనే దానిపై సవాలు విసరగలనన్నారు. కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ్ భాజపాలో చేరడంపై స్పందిస్తూ.. అటువంటి వారినుంచి న్యాయం ఎలా ఆశించగలమని ప్రశ్నించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో సందేశ్ఖాలీ ప్రాంతానికి చెందిన మహిళలూ పాల్గొన్నట్లు సమాచారం. ఇటీవల రాజ్యసభకు ఎంపికైన సాగరిక ఘోష్, పార్టీ నేతలు శశి పంజా, స్మృతా దేవ్ తదితరులు భాగమయ్యారు. ఇదిలాఉండగా.. కొద్దిరోజులుగా సందేశ్ఖాలీ ప్రాంతం వార్తల్లో నిలుస్తోంది. సస్పెన్షన్ ఎదుర్కొంటోన్న టీఎంసీ నేత షాజహాన్ షేక్ స్థానికుల నుంచి భూములను లాక్కోవడం, ఇవ్వనిపక్షంలో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఆ అకృాఎత్యాలపై నిరసనలు వెల్లువెత్తాయి.

# రేవంత్ మొగోడు

● ఎంత మంది ఒక్కటైనా ఏం చేయలేరు ● ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ నేతలు మా మధ్య పుల్లలు పెడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గాంధీభవన్‌లో మాట్లాడుతూ.. ఆడబిడ్డలందరికీ ప్రతీక సీతక్క అన్నారు. సీతక్క అత్యంత ప్రతిష్మాత్మకమైన పోర్ట్ ఫోలియో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కమీషన్లలో కేంద్రానికి వాటా ఉందన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవానికి బ్రాండ్ అంబాసిడర్ మా రేవంత్ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరెవరు ఒక్కటైనా రేవంత్ ని ఏం చేయలేరని జీవన్ రెడ్డి అన్నారు. కేసీఅర్ అవినీతిని ప్రోత్సహించింది బీజేపీ అని పేర్కొన్నారు. అనుమతుల్లేని ప్రాజెక్టులకు కేంద్రం అప్పు ఇచ్చిందంటే అర్థం చేసుకోవచ్చన్నారు. అయ్యాకొడుకులు మోదీ ముందు మోకరిల్లారన్నారు. రేవంత్ మొగోడు అని పేర్కొన్నారు. కృష్ణా జలాలను కేసీఆర్ తన మిత్రుడు జగన్ కి తాకట్టు పెట్టాడన్నారు. నోటిఫికేషన్లు ఇచ్చింది.. దానికి ఆటంకాలు తెచ్చింది కేసీఆరేనని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టింది కేసీఆరేనన్నారు. తెలంగాణకి ఏం కావాలని ప్రధాని అడిగితే... మాకేం వద్దని కేసీఆర్ అన్నారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తన కొడుకును ముఖ్యమంత్రిని చేయడానికి సహకరించమని కోరినప్పుడు ఆత్మ గౌరవం ఏమయిందని తెలిపారు. కేసీఆర్ అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు మోదీతో కేసీఆర్ సఖ్యతగా ఉన్నారన్నారు. విభజన చట్టంలోని హామీలను కేసీఆర్ తేవడంలో విఫలం అయ్యారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడేవాళ్లు కూడా ఆత్మ గౌరవం గురించి మాట్లాడుతున్నారన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల కలను రేవంత్ తీరుస్తున్నారన్నారు. వైట్ రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్లకు మించినా ఉచిత కరెంట్ ఇస్తామని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.



## మీ కళాశాలకు రావడం సంతోషకరం

● సికింద్రాబాద్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ స్నాతకోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి మీ కళాశాల స్నాతకోత్సవానికి హాజరు కావడం సంతోషంగా ఉంది ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం సికింద్రాబాద్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ స్నాతకోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్‌లోని ప్రతి విద్యార్థిని నేను అభినందిస్తున్నా అన్నారు. మీ కృషి అంకితభావం మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాయి. ఈ రోజు నుంచి మీరు కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. మీరు మీ సక్సెస్ ను ఆస్వాదించండి, కానీ ఎప్పుడూ మీ బాధ్యతను మరిచిపోవద్దు. మీరు చేసే పనులు మీకు, మీకుటుంబానికే కాదు మీ కాలేజ్ కు గుర్తింపును తీసుకొస్తాయి.మన సైనికుల పిల్లలకు సేవలందించడం మన సైన్యానికి, దేశానికి గర్వకారణం.అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు

● గత ప్రభుత్వం ప్రజల అవసరాలను మర్చిపోయింది ● కేంద్రంతో ఘర్షణ వల్ల రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయింది

● ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం వేగవంతం

● రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజల అవసరాలను మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్ర ప్రభత్వంతో ఘర్షణ వైఖరి అవలంభించిదని, దీంతో రాష్ట్రాభివృద్ధి కుంటుబడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ కు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టింది. మేం అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాం. ప్రధాని మోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించాం. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసింది. అధికారంలోకి రాగానే తక్షణమే మేం అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించాం. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం రాష్ట్రానికి సహకరించింది. పదేళ్ల బీఆరెస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలకు శిక్ష పడింది ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలి. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా.. రాజకీయాల కోసం కాదు.పదేళ్ల బీఆరెస్ పాలనలో హైదరాబాద్ లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి చేశారా? ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే. గత పదేళ్ల బీఆరెస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం రాలేదు. ఈ ఎలివేటెడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారం. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం.ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి మా లక్ష్యం .

## అక్బరుద్దీన్‌తో కలిసి టీ తాగుతావా?

మంత్రి పొన్నంపై గ్రేటర్ కాంగ్రెస్ నేతల గరం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌తో కలిసి టీ తాగుతావా.? అంటూ రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌పై గ్రేటర్ కాంగ్రెస్ నేతలు గరం గరమయ్యారు. ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్ ఆయనతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. గ్రేటర్ కాంగ్రెస్ నేతల సమావేశం డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో జరిగింది. ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి మంత్రి పొన్నం హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గెలుపుదిశగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలు, కార్యకర్తలతో చర్చించారు. గురువారం నుంచి మూడు రోజులపాటు నగరంలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తుండడంతో ఆయా అంశాలను వివరించారు. సమావేశం అనంతరం రెండు రోజుల క్రితం ఉప్పుగూడలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీతో కలిసి పొన్నం టీ తాగిన అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ప్రారంభోత్సవం రోజున అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం ఫొటో లేకపోవడంపై కాంగ్రెస్ నేతలు అప్పటికే గుర్రుగా ఉన్నారు. ఈక్రమంలో అక్బరుద్దీన్‌తో కలిసి టీ తాగడాన్ని తప్పుబడుతూ గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నంపై ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్ ఆక్షేపణ వ్యక్తం చేసినట్లు తెలిసింది. వివాదం పెద్దదవుతున్న క్రమంలో సీనియర్లు కలగజేసుకుని సర్దిచెప్పారు. సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోట నీలిమ, కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ పిల్లలను చూడండి
# మా బతుకులను మార్చండి

● ఇదేనా మీరు ఇచ్చే తిండి..? ● నాసిరకం తిండితో ప్రాణాలకు ముప్పు ● పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచరా ● పూటకు రూ.10లతో భోజనం ఎలా సాధ్యం ● తెలుగు సంక్షేమ భవన్‌ను ముట్టడించిన విద్యార్థులు ● మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణబ్యూరోప్రతినిధిః ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే బాధ్యత ప్రభుత్వం పై లేదా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. పెరిగిన ధరల ప్రకారం రాష్టంలోని 8 లక్షల మంది హాస్టల్, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని అలాగే 16 లక్షల కాలేజీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు పెంచాలని డిమాండ్ చేశారు.గురువారం పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలు/స్కాలర్ షిప్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి చేసి వంటావార్పు కార్యక్రమం విద్యార్థులు నిర్వహించారు. భారీ యెత్తున విద్యార్థులు రావడంతో ఆ ప్రాంతమంత జనంతో కిక్కిరిసిపోయింది. పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలు పెంచాలని -ఉద్యోగులు జీతాలు పెంచుతారు.- మా స్కాలర్ షిప్ పెంచరా ? అంటూ నినాదాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా హాస్టళ్ళ పిల్లలను చూడండి మా బ్రతుకులు బాగు పరచండి - మా భోజనం తినండి అంటూ నినాదాలు ఇచ్చారు. వేలాది మందితో భారీ యుత్తున ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ 6 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు -మూడు రెట్లు పెరిగాయి. ఇలా పెరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరుగడంతో హాస్టల్ మెను పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు. మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం. సంబంధిత కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం. లేదు. మనం పోరాడకపోతే మన హాస్టళ్ళ పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. హోటల్ లో ఒక పూట భోజనం 80 రూపాయలు ఉంది. కాని హాస్టల్ విద్యార్థులకు పూటకు 10 రూ. లకు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. భావి భారత పౌరులకు, కాబోయే డాక్టర్లకు, ఇంజినీర్లకు, శాస్త్రవేత్తలకు, మంత్రులకు, ముఖ్యమంత్రులకు పూటకు 10 రూ. ల నాసిరకం భోజనం పెడితే భావి భారత పౌరులు ఎలా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. ఎదిగే-చదివే వయస్సులో నాసిరకం ఆహారం పెడితే జ్ఞాన సమాజం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు.

ఉద్యోగుల జీతాలు రెండు సార్లు పెంచారు. శాసనసభ్యులు, మంత్రుల జీతాలు మూడురెట్లు పెంచారు. వృద్ధాప్య ఫెన్షన్లను ఐదు రెట్లు పెంచారు. కాని ఎస్సీ/ఎస్టీ/మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు /మెస్ చార్జీలు పెంచలేదు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్ షిప్ లు / మెస్ చార్జీలు 6 సంవత్సరాల క్రితం నిర్ణయించారు. అప్పటి పెంపుదల కూడా శాస్త్రీయంగా లేదు. యూనివర్సిటీ విద్యార్థులు మెస్ బిల్లు రూ 2800/- లు వస్తుంటే స్కాలర్షిప్లు రూ 1500 లు మంజూరు చేస్తున్నారు. పైగా ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్ లు /మెస్ చార్జీలు పెంచవలసిన ఆవశ్యకత ఉంది. ఇంజనీరింగ్ / మెడిసిన్ / యం.బి.ఎ./ యం.సి.ఎ./ పి.జి./ డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తం ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజలు ప్రభుత్వం భరించేది. కాని 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు గండి కొట్టి జారీచేశారు. పెంచిన ఫీజులు కట్టలేక బి.సి విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంజినీరింగ్ లో 35 వేల కంటే ఎక్కువ యున్న ఫీజులను కట్టే ఆర్థికస్తోమత లేక, అప్పులు పుట్టక వేలాది మంది బి.సి. విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీచేశారు. కాని బి.సి.లు ఉద్యమాలు చేస్తుంటే కూడా బి.సి. విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి జారీ చేయడం లేదు. పూర్తి ఫీజులు మంజూరు చేస్తే అధనంగా 150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు రాదు. ఇతర కులాలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బి.సి. విద్యార్థులకు మంజూరు చేయకపోవడం అన్యాయం కదా! అని అన్నారు.

## ఎన్నికలప్పుడు పార్టీలు మారడం సహజమే



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ ను బూచీగా చూపించి మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రభుత్వాన్ని టచ్ చేసి చూడమని హెచ్చరించారు. మాకు ప్రభుత్వాన్ని కూలగొట్టాలన్న ఆలోచన లేదన్నారు. ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని కడియం శ్రీహరి సూచించారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య, కరెంటు సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉందని.. దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. అధికార పార్టీ కేసులకు భయపడి కొందరు తొందరపడి పార్టీ మారుతున్నారన్నారు. ఎన్నికలప్పుడు పార్టీలు మారడం సహజమేనన్నారు. కడియం శ్రీహరి ఎవరి గురించి టికెట్ అడగరని.. అందరితో తనను జత కట్టవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకుంటుందని కడియం శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగ్జీవన్‌రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు విడివిడిగా ఉండేవి.దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించాం.

ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేయాలనుకుంటున్నాం.



# ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్.. వాసిరెడ్డి పద్మ రాజీనామా

విజయవాడ : ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ.. వైసీపీలో కీలక, ముఖ్యనేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న నేపథ్యంలో వైఎస్సార్సీపీ అధిష్ఠానానికి మరోషాక్ తగిలింది. ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సీఎం జగన్ కు పంపారామె. వాసిరెడ్డి పద్మ 2019, ఆగస్టు 8న ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా నియమితులయ్యారు. అప్పటి వరకూ ఆ పదవిలో ఉన్న నన్నపనేని రాజకుమారి రాజీనామా చేయడంతో.. అధికార వైసీపీ వాసిరెడ్డి పద్మను రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా నియమిస్తూ జీఓ విడుదల చేసింది. సరిగ్గా ఎన్నికలకు ముందు ఇప్పుడు వాసిరెడ్డి పద్మ రాజీనామా చేయడంతో.. వైసీపీకి షాక్ తగిలినట్లైంది. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టక ముందు ఆమె వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షానికి వచ్చినవుడు కూడా ఆమె విమర్శలు చేస్తూనే వచ్చారు. అయితే.. ఆమె కేవలం పదవికే రాజీనామా చేశారా ? లేక పార్టీకి కూడా రాజీనామా చేసి.. మరో పార్టీలో చేరుతారా అన్నది తెలియాల్సి ఉంది. డిగ్రీ వరకూ చదువుకున్న ఆమె.. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి రాజకీయాల్లోకి వచ్చారు. అప్పట్లో ఆ పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. ప్రజారాజ్యం విలీనం తర్వాత 2012లో ఆమె వైఎస్సార్ కాంగ్రెస్ లో చేరి.. ఆ పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2019 ఆగస్టు 8న వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా నియమించగా.. ఆగస్టు 26న బాధ్యతలు చేపట్టారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ



**● రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జగన్ సర్కారు**
**● వైద్య, విద్యా శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇక రెగ్యులర్**
**● 10,117 కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేసినట్టు ప్రకటన**

విజయవాడ : ఎన్నికల వేళ జగన్ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేయని వాటిపై దృష్టి పెట్టింది. అప్పట్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం శుభవార్త అందించింది. విద్య, వైద్యశాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ఈ నిర్ణయంతో 2014 కంటే ముందు నుంచి వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు పర్మినెంట్ కానున్నారు. 2014 కంటే ముందు నుంచి ఈ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దాదావు 2146 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరందరినీ రెగ్యూలరైజ్ చేశారు. దీనికి సంబంధించి వైద్యశాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు ఇవాళ జీవో జారీ చేశారు. మొత్తం 2146 కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో 2025 మంది పని చేస్తుండగా.. డీఎంఈ పరిధిలో 66 మంది సేవలు అందిస్తున్నారు. ఇక కుటుంబ సంక్షేమ డిపార్ట్మెంట్లో 55, ఆయుష్, యునాని విభాగంలో 4 కాంట్రాక్ట్ ఉద్యోగుల పనిచేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయంతో వీరి ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యాయి. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామంటూ జగన్ హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. కానీ ఇప్పుడు ఎన్నికల వేళ వారికి ఇచ్చిన హామీని జగన్ నెరవేర్చారు. జగన్ ప్రభుత్వం నిర్ణయం పట్ల కాంట్రాక్ట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సంతోషంగా ఉందని చెబుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గవర్నమెంట్ ఆఫీసుల్లో దాదావు 10,117 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీళ్లు కూడా తమను రెగ్యూలరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత కొత్త రాష్ట్రం ఏర్పడిన 2014 జూన్ 2 నాటికి ఐదు సంవత్సరాలు విధుల్లో ఉన్నవారిని రెగ్యూలరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆ నిబంధనను ఎత్తివేయాలని, తమను కూడా క్రమబద్ధీకరించాలంటూ మిగతా ఉద్యోగులు జగన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం పున:పరిశీలన చేపట్టింది. వీలైనంత మంది ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలనే ఉద్దేశంతో ఐదేళ్ల నిబంధన ఎత్తివేయాలని కేబినెట్లో తీర్మానం చేశారు. 2014 జూన్ కంటే ముందు నుంచి డ్యూటీలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. ఎన్నికల నేపథ్యంలో సంక్షేమ పథకాల అమలుపై జగన్ స్పీడ్ పెంచారు. ఎన్నికల షెడ్యూల్ నాలుగైదు రోజుల్లో రానుందని తెలుస్తోంది. ఈసీ షెడ్యూల్ విడుదల చేసిన మరుక్షణం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఎలాంటి సంక్షేమ పథకాల నిధులు అకౌంట్లలో జమ చేయడానికి వీలు కాదు. దీంతో గత కొద్ది రోజులుగా వివిధ సంక్షేమ పథకాల నిధులను లబ్ధిదారుల అకౌంట్లలో జగన్ జమ చేస్తున్నారు. అందులో భాగంగా ఇవాళ వైఎస్సార్ చేయూత నిధులను మహిళల అకౌంట్లలో జమ చేశారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్ బటన్ నొక్కి డబ్బులను రిలీజ్ చేశారు.

## జగన్‌కి పెద్దలను గౌరవించడం తెలుసు

**● వైసీపీలో చేరనున్నానని ప్రకటించిన ముద్రగడ**
**● త్వరలో తేదీ ప్రకటిస్తానన్న కాపు ఉద్యమ నేత**



కాకినాడ... కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైసీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఆయన పార్టీలో చేరడం దాదావు ఖాయమైంది. మంచి సమయం చూసి పార్టీలో చేరతానని.. త్వరలోనే తేదీని ప్రకటిస్తానని ముద్రగడ తెలిపారు. సీఎం జగన్ ఆదేశాలతో ఆ పార్టీ ఎంపీలు మిథున్ రెడ్డి, వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దాపురం ఇంఛార్జీ దవులూరి దొరబాబు, జగ్గంపేట ఇంఛార్జీ తోట నరసింహం.. గురువారం ముద్రగడ నివాసంలోనే భేటీ అయ్యి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. పిఠాపురం నుంచి పవన్ కు పోటీగా ముద్రగడను బరిలో దించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన కుమారుడికి నామినేటెడ్ పోస్ట్ ఇచ్చే అవకాశమున్నట్లు సమాచారం. కాగా, కాపు రిజర్వేషన్ల కోసం గొప్ప ఉద్యమం చేసిన నేత ముద్రగడ అని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. ఆయన ఆఫర్ల కోసం పార్టీలో చేరే వ్యక్తి కాదని.. స్వతహాగా ఆయనే పార్టీలో చేరుతారని చెప్పారు. సీఎం జగన్ కు పెద్దలను ఎలా గౌరవించాలో తెలుసని పేర్కొన్నారు.

## ఏ క్షణమైనా తెలంగాణ కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్?



హైదరాబాద్... పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రేపోమాపో వచ్చే అవకాశం ఉండటంతో ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. జరిగే ఏఐసీసీ కార్యాలయంలో జరిగే కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొననున్నారు.

తెలంగాణతో సహా మరో నాలుగు రాష్ట్రాల ఎంపీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్ చర్చలు జరపనుంది. ఇప్పటికే అభ్యర్థుల పేర్లను షార్ట్ లిస్ట్ చేసి హైకమాండ్ కు పంపారు. ముందుగా పోటీ లేని చోట్ల అభ్యర్థులను మొదటగా ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అదే జోష్ ను లోక్ సభ ఎన్నికల్లో కొనసాగించాలని భావిస్తోంది. ఈ క్రమంలో ఎంపీ అభ్యర్థులను దాదావు ఖరారు చేసినట్లు సమాచారం. మొత్తం 10 మందితో తొలి జాబితాను కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటిక రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ సీటును వంశీచంద్ రెడ్డికి ప్రకటించారు. ఆ సీటు విషయంలో పోటీ లేదు. చేవెళ్ల నుంచి సునీతా మహేందర్ రెడ్డి పేరు కూడా అనధికారికంగా ఖరారు చేశారు.

మిగిలిన చోట్ల మాత్రం పోటీ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసినందుకు జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్కు.. నల్లగొండ నుంచి పటేల్ రమేష్ రెడ్డికి టిక్కెట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. ఇప్పుడు హామీని నెరవేర్చాల్సి ఉంది. అయితే నల్లగొండలో సీనియర్ నేతలు పోటీ పుతున్నారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి నుంచి గడ్డంవివేక్ కుమారుడు వంశీ, సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పోటీ పడుతున్నారు. సికింద్రాబాద్ నుంచి ఇటీవల పార్టీలో చేరిన బొంతు రామ్మోహన్ పేరును ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. నాగర్ కర్నూల్ సీటుకు గట్టి పోటీ ఉంది. రేవంత్ సన్నిహితుడు అయిన మల్లు రవితో పాటు ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన సంపత్ కుమార్ కూడా అవకాశం కోసం పోటీ పడుతున్నారు. ఇక ఖమ్మం సీటు కోసం ఉన్న పోటీ గురించి చెప్పాల్సిన పని లేదు. మల్ల భట్టి విక్రమార్క భార్యతో పాటు పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి పోటీ పడుతున్నారు.

# మాటలు ఫుల్, మేటర్ నిల్!

**● ఎమ్మెల్యే అనిల్‌పై కోటంరెడ్డి శ్రీధర్ వ్యాఖ్యలు ● అనిల్ శపథాలు చేశారని, కానీ కాకాణి కాలి గోరు కూడా అనిల్ పీకలేకపోయారని ఎద్దేవా**



నెల్లూరు: పార్టీ మారిన వారంతా ద్రోహులు, వారి లెక్కలు తేలుస్తానంటూ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు. ఆర్డీ వైసీపీ అధికారంలోనే ఉందని ఇప్పుడే తమ లెక్కలు తేల్చాలంటూ సవాల్ విసిరారు. అనిల్ కి మాటలు ఫుల్, మేటర్ నిల్ అని అన్నారు. టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు రోజుల్లోనే అనిల్ సంగతి తేల్చేస్తామన్నారాయన.

సీఐడీ ఎంక్వయిరీ వేస్తామని, ఇసుక, క్వార్జ్ లో అనిల్ దోపిడీని బయటపెడతామని హెచ్చరించారు. అనిల్ కుమార్ పెద్ద డూప్ మాస్టర్ అని, నర్సరావుపేటలో అనిల్ ఓడిపోవచ్చేమో కానీ, రాష్ట్రవ్యాప్త డూప్ సంఘం అధ్యక్షుడిగా ఆయనకు భారీ మెజార్టీ వస్తుందని సెటైర్లు పేల్చారు కోటంరెడ్డి. ఆనం వివేకానందరెడ్డి చలవ వల్ల అనిల్ రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు శ్రీధర్ రెడ్డి. అప్పట్లో ఆయన ఖాళీగా ఉన్న టైమ్ లో రూప్ కుమార్ యాదవ్, అనిల్ ని తన దగ్గరకు తెస్తే.. తామిద్దరం వివేకా దగ్గరకు తీసుకెళ్లామని, అప్పటికి వైఎస్ఆర్ కి అనిల్ పేరు కూడా తెలియదన్నారు.

అలాంటి అనిల్ కి కాంగ్రెస్ టికెట్ ఇస్తే, తర్వాత ఆనం కుటుంబానికే ఆయన ద్రోహం చేశారని మండిపడ్డారు శ్రీధర్ రెడ్డి. అనిల్ తమ లెక్కలు తేల్చడం కాదని, ఎన్నికల తర్వాత అనిల్ దందాలన్నీ ఒక్కొక్కటే బయటకు తీస్తామని హెచ్చరించారు కోటం రెడ్డి. పార్టీలు మారి నవారంతా దొంగలు, ద్రోహులు అని అనుకుంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా అదే కదా అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ మాట తాము అనడంలేదని, అనిల్ వ్యాఖ్యల ప్రకారం జగన్ ని కూడా అలాగే అనుకోవాలని చెప్పారు. పార్టీ మారడం తప్పు అని ఎవరూ చెప్పట్లేదని, అవసరం, అవకాశాన్ని బట్టి ఎవరైనా పార్టీ మారొచ్చని, కానీ అనిల్ తానొక్కడినే పత్తిత్తునని చెప్పుకోవడం సరికాదని అన్నారు కోటంరెడ్డి.



రేవంత్ రెడ్డి పాలన చూశాక

# ప్రజలకు గాడిద ఎవరో... గుర్రం ఎవరో తెలుస్తుంది

**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఎవరు గాడిదో... ఎవరు గుర్రమో... ప్రజలకు కూడా తెలియాలి... అందుకే రేవంత్ రెడ్డి అయిదేళ్లు పాలన చేయాలి... అప్పుడు రేవంత్ రెడ్డి పాలన చూశాక కేసీఆర్ గొప్పతనం తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు ఆంధ్రా పాలన మీద 2001లో కేసీఆర్ కరీంనగర్‌లో సింహగర్జన పెట్టారని... ఇప్పుడు అబద్ధాల రేవంత్ రెడ్డి పాలన మీద మార్చి 12న మరోసారి కదనభేరి మోగించేందుకు పార్టీ సిద్ధమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. నిన్న మహబూబ్ నగర్ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు. జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నానని... కడువు చింపుతానని... పేగులు మెడలో వేసుకొని తిరుగుతానని... మా ప్రభుత్వాన్ని ఏమైనా చేస్తే మానవ బాంబులా మారుతానని అంటున్నారని.. ఇవేం మాటలు? అని కేటీఆర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎక్కడైనా జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతారా... జేబు దొంగలే అలా తిరుగుతారని ఎద్దేవా చేశారు. అంతకుముందేమో సచివాలయానికి వచ్చి లంకె బిందెలు దొరుకుతాయని భావించానని అన్నాడని గుర్తు చేశారు.

ఈ లంకె బిందెలు ఏంది? జేబులో కత్తెర ఏంది? అని చురక అంటించారు. ముఖ్యమంత్రి మాట్లాడే మాటలా ఇవి... ఈ ఫ్రస్ట్రేషన్ ఎందుకు? ఆవేశంతో ఊగిపోవడం ఎందుకు? అని మండిపడ్డారు. తాను రేవంత్ రెడ్డికి ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... కాంగ్రెస్ పార్టీలో నీ పక్కనే బాంబులు ఉన్నాయని... నల్గొండ బాంబు, ఖమ్మం బాంబులు మీ ప్రభుత్వం మీద చేసేదంతా వారే చేస్తారన్నారు. రేవంత్ రెడ్డి అయిదేళ్లు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని... 420 హామీలు అమలు చేయాలని కోరుకుంటున్నామన్నారు. వెలుగు... చీకటి రెండూ చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని... అలాగే కేసీఆర్, రేవంత్ రెడ్డిని చూశాక కేసీఆర్ విలువ ప్రజలకు తెలుస్తుందన్నారు. అందుకే రేవంత్ రెడ్డి బీపీ పెంచుకొని ఆగమాగం కావొద్దని.. మా నుంచి ఎలాంటి ప్రమాదం ఉండదని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి ప్రమాదం అంటూ ఉన్నదంటే ఆయన పక్కన కూర్చున్న కాంగ్రెస్ నేతల నుంచే అన్నారు. బీపీ గోలీలు వేసుకొని హాయిగా ఉండాలని వ్యాఖ్యానించారు. గుజరాత్ మోడల్ గొప్పదని రేవంత్ రెడ్డి అంటున్నారని... నోటికి వచ్చినట్లు అబద్ధాలు చెప్పడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. మన రైతుబంధును కాపీ కొట్టి కేంద్రం పీఎం కిసాన్ పెట్టిందని తెలిపారు. అలాగే మిషన్ కాకతీయను కాపీ కొట్టి అమృత్ సరోవర్ అని పేరు పెట్టారన్నారు. రాహుల్ గాంధీయేమో గుజరాత్ మోడల్ అట్టర్ ఫ్లాప్ అంటే.. రేవంత్ రెడ్డేమో గుజరాత్ మోడల్ కావాలని అంటున్నారని ధ్వజమెత్తారు. మూడు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాభిమానం కోల్పోయిందన్నారు.

## హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి

**గవర్నర్‌కు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు విజ్ఞప్తి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తమ నామినేషన్పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పును బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ స్వాగతించారు.

మన చట్టాలలో న్యాయం, సమానత్వంకు అద్దం పట్టిన ఈ తీర్పు భారత రాజ్యాంగ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని హైకోర్టు తీర్పును వెలువరించిన అనంతరం బిఆర్ఎస్ నేత దాసోజు శ్రావణ్ పేర్కొన్నారు.

కోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకుని, ప్రజా జీవితంలో హైకోర్టు తీర్పుతో పాటు రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉన్న మా అర్హతలను దృష్టిలో ఉంచుకుని, జూలై, 2023లో మంత్రి మండలి చేసిన నామినేషను అమలు కోసం మా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ గవర్నర్ను మేము హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాము అని వారు కోరారు.

**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**
**వేలం తేదీల మార్పు**

మా కస్టమర్లు అందరికీ ఇందుములముగా తెలియజేయనది ఏమనగా "Surya & The New Indian Express" లో 26.01.2024 న పచురించిన పూర్వ నోటిఫికేషన్ పకారం వేలం కేంద్రంలో 21.02.2024 నిర్వహించతలపెట్టిన Karimnagar రీజియన్ వేలం కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయబడినది. ఇదే వేలాన్ని వేలం కేంద్రంలో 25.03.2024 అదే చిరునామా లో నిర్వహించబడుతుంది.

ముథూట్‌ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తరుపున


**ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**
**వేలం తేదీల మార్పు**

మా కస్టమర్లు అందరికీ ఇందుములముగా తెలియజేయనది ఏమనగా "Surya & The New Indian Express" లో 26.01.2024 న పచురించిన పూర్వ నోటిఫికేషన్ పకారం వేలం కేంద్రంలో 21.02.2024 నిర్వహించతలపెట్టిన Asifabad, Peddapally, Rajanna Sirisilla రీజియన్ వేలం కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయబడినది. ఇదే వేలాన్ని వేలం కేంద్రంలో 25.03.2024 అదే చిరునామా లో నిర్వహించబడుతుంది.

ముథూట్‌ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తరుపున

### ఐక్యరాజ్య సమితికి ఆంధ్రప్రదేశ్ మహిళ ఉమెన్స్ డే సదస్సుకు జయశ్రీ, పద్మజ






గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో: ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ రెడ్డి, మహిళాశిశు సంక్షేమ సలహాదారు నారమల్లి పద్మజలకు అవకాశం లభించింది. న్యూయార్క్‌ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యలయంలో, యు.ఎన్.వుమెన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నేతృత్వంతో గత 58 నెలలుగా ఏపీలో మహిళా సాధికారతకు జరిగిన కృషిని వివరిస్తామని వీరిద్దరూ తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా మహిళల స్థితిగతుల మీద, మార్చి 11 నుంచి 22 వరకు ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం విస్తృత స్థాయి సదస్సును నిర్వహిస్తోంది. కమిషన్ ఆన్ స్టేటస్ ఆఫ్ ఉమెన్ మీద జరిగే ఈ 68వ సదస్సులో ప్రభుత్వాల నుంచి, ఐక్యరాజ్య సమితి అనుబంధ విభాగాలు ఎన్జీవోల నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరు కానున్నారు.

రేవంత్ రెడ్డి తిట్టాలనుకుంటే

# చంద్రబాబును తిట్టాలి

**● పాలమూరు వెనుకబాటుతనానికి చంద్రబాబు, కాంగ్రెస్ పార్టీనే కారణం ● పాలమూరును చంద్రబాబు దత్తత తీసుకొని చేసిందేమీ లేదు ● రేవంత్ రెడ్డి పాలనలో పౌరుషాన్ని చూపించాలి తప్ప తిట్టడంలో కాదు ● సంగారెడ్డిలో మాజీ మంత్రి హరీశ్ రావు**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరినైనా తిట్టాలనుకుంటే తన గురువుగారైన చంద్రబాబును తిట్టాలి... నిందించాల్సి వస్తే పాలమూరుకు కాంగ్రెస్ చేసిన మోసాన్ని నిందించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాలమూరు వెనుకబాటుతనానికి నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే కారణమని ఆరోపించారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ లోపాలు పాలమూరు పాలిట శాపాలుగా మారాయన్నారు. మహబూబ్‌నగర్ వేదికగా రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు వలసలకు కారణం టీడీపీ, కాంగ్రెస్ పార్టీలే అన్నారు. గత పార్టీలు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెటులుగా మార్చారన్నారు. ఆ పెండింగ్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ హయాంలో రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చామన్నారు.

పాలమూరు పచ్చబడేలా చేసింది కేసీఆరేనని తెలిపారు. బీఆర్ఎస్ కారణంగా పాలమూరుకు మళ్లీ వలసలు తిరిగి వచ్చాయన్నారు. 2014కు ముందు పాలమూరు ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందో చూడాలన్నారు. పాలమూరును ఆనాడు చంద్రబాబు దత్తత తీసుకున్నారని, పదేళ్లు అధికారంలో ఉన్నా ఆయన చేసిందేమీ లేదని విమర్శించారు. కరవుతో కాంగ్రెస్, టీడీపీలు నాడు రాజకీయాలు చేశాయని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టుకు తాము అనుమతులు తెచ్చామని, కాంగ్రెస్ కాల్వలు తవ్వాలని సూచించారు. నాడు పోతిరెడ్డిపాడు నుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి నీళ్లు తీసుకెళుతుంటే రేవంత్ రెడ్డి మాట్లాడలేదన్నారు. 30 ఏళ్లలో కల్వకుర్తి ఆయకట్టు కింద 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, బీఆర్ఎస్ హయాంలో అదే కల్వకుర్తి కింది 3 లక్షల 7 వేల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. నెట్టంపాడు కింద ఆనాడు 2700 ఎకరాలకు నీరు ఇవ్వగా... మహబూబ్నగర్ జిల్లాలో తారు 6 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చామన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఒక్క మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, కానీ తాము పాలమూరు జిల్లాలో 5 మెడికల్ కాలేజీలు, టీచింగ్ ఆసుపత్రులు ఇచ్చామన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పౌరుషాన్ని పాలనలో చూపించాలి కానీ ప్రతిపక్షాన్ని ఇష్టం వచ్చినట్లు తిట్టడంలో కాదని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. కేసీఆర్ కిట్లు తీసుకువస్తే... రేవంత్ రెడ్డి తిట్లు తిట్టడంలో పోటీ పడుతున్నారని విమర్శించారు. తన ఎత్తు గురించి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. తానూ ఆయన ఎత్తు గురించి మాట్లాడగలనని హెచ్చరించారు.

JM FINANCIAL

**JM ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నెం. : U67190MH2007PLC174287
నమోదిత కార్యాలయం : 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయ్ - 400 025
అధీకృత అధికారి: ప్రశాంత్ మోండే, Email : prashant.monde@jmfl.com,
Phone : + 91 22 6224 1676, Website : www.jmfinancialarc.com

**స్వాధీనం నోటీసు**
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్ 8(1) రూల్ 2002 కింద,]
(స్థిర ఆస్తి కోసం)

అయితే, కింద సంతకం చేసిన JM ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రిటైల్ జూన్ 2022 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తారు - ట్రస్ట్ (ఇకపై "JMFARC" గా సూచిస్తారు) కునం వెంకట రామిరెడ్డికి సంబంధించిన ఆర్థిక ఆస్తులను సంపాదించారు. "రుణగ్రహీత"గా), పూనవల్లా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌గా పిలువబడేది) నుండి అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తితో పాటు దాని కోసం సృష్టించబడిన అంతర్లీన భద్రతా ఆసక్తితో పాటు ఫైనాన్షియల్ ఆస్తులను సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్ కింద, 2002 (54 ఆఫ్ 2002) (ఇకపై "SARFAESI చట్టం"గా సూచిస్తారు) మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (12) కింద ప్రదానం చేయబడిన అధికారాల అమలులో భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడింది (ఇకపై ప్రస్తావించబడింది "చెప్పిన నియమాలు" ప్రకారం), 28.02.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందాన్ని అనుసరించి, రుణగ్రహీత రమాదేవి కండి (ఇకపై "సహ-రుణగ్రహీత"గా సూచిస్తారు) **రుణ ఖాతా నంబర్:** HL/0220/H/14/000038 ద్వారా **31.10.2023** నాటి డిమాండ్ నోటీసును జారీ చేసింది. మరియు పేర్కొన్న నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి **31.10.2023** నాటికి **రూ. 30,11,202/- (రూ. ముప్పై లక్షల పదకొండు వేల రెండు వందల రెండు మాత్రమే)** ఒప్పంద రేటు మరియు ఖర్చులు, ఖర్చులు, వడ్డీతో కలిపి, పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు చెల్లించాల్సిన ఛార్జీలు మొదలైనవి.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసిన, JMFARC యొక్క అధీకృత అధికారి అయినందున, ఇక్కడ షెడ్యూల్‌లో వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి/ఆమెకి అందించబడిన అధికారాల అమలులో క్రింద (ఇకపై "చెప్పబడిన ఆస్తి"గా సూచిస్తారు) ఈ మార్చి 5వ తేదీ 2024వ తేదీన సెడ్ రూల్స్‌లోని రూల్ 8తో చదవబడింది.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు పేర్కొన్న ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు పేర్కొన్న ఆస్తితో ఏదైనా లావాదేవీలు రూ. **30,11,202/- (ముప్పై లక్షల పదకొండు వేల రెండు వందల రెండు రూపాయలు మాత్రమే)** మొత్తానికి JMFARC ఛార్జీకి లోబడి ఉంటాయి. **31.10.2023** నాటికి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు **01.11.2023** నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత సురక్షిత ఆస్తులను, అంటే, పేర్కొన్న ఆస్తిని రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు ఆహ్వానించబడ్డారు.

| లోన్ అకౌంట్ నెంబర్ | షెడ్యూల్ - పేర్కొన్న ఆస్తి వివరణ |
|---|---|
| HL/0220/H/14/000038 | సర్వే నెం. యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్. 207, ప్రెజెంట్ డోర్ నం.10/5, విశ్వనాథపురం, పవర్ ఆఫీస్ లేన్, పాదిలి గ్రామ పంచాయతీ, ప్రకాశం జిల్లా ఒంగోలు పిన్ 523240 కింది సరిహద్దులతో: తూర్పు: పంచాయతీ రోడ్డు దక్షిణం: హౌస్ ఆఫ్ షేక్ మదర్వాలి పశ్చిమం: మాలపాటి నారాయణరెడ్డి ఇల్లు ఉత్తరం: సానికొమ్ము తిరుపతిరెడ్డి ఇల్లు సరిహద్దుల్లో 48.4 చ.గజాల ప్రస్తుత భవనంతో 1619.65 చ.అ.లు R.C.C. |

స్థలం: ఒంగోలు
తేదీ: 08.03.2024

సం/-
అధీకృత అధికారి
**JM ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
రిటైల్ జూన్ 2022 - ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తోంది





# అనితర సాధ్యులు

# మన మహిళలు

## చట్టసభల్లో పడతుల ప్రాతినిధ్యం పెరగాలి

## అతివ అన్ని రంగాలలో సాధికారిత సాధిస్తేనే సమాజ అభివృద్ధి

**ఒక దేశ ప్రగతి పురోగతి స్త్రీ పురుష సమానత్వం పై ఆధారపడి ఉంటుంది.మానవ వనరుల్లో సగ భాగమైన మహిళలకు ప్రాధాన్య మిస్తున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచాయి మహిళా దినోత్సవ సంబరం వారి ముంగిట పలుకరిస్తుంది. కుటుంబ, ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోంది. ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది. మేము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు. అయితే. స్త్రీ 'పురుష అసమానతలు ఎక్కువగా వున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా 'సాంస్కృతికంగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదు. నేడు నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...**

పపంచ ఆర్థిక ఫోరం 2022 నివేదిక ప్రకారం ప్రపంచం లోని లింగ సమానత్వ సూఛీలో భారత దేశం 146 దేశాల్లో 135 వ స్థానంలో నిలిచింది. స్త్రీ 'పురుష సమానత్వం కోసం నాలుగు ప్రధాన అంశాలు తీసుకొని అంచనా వేశారు 1) ఆర్థిక బాగస్వామ్యంలో143 వ స్థానం 2)రాజకీయ సాధికారిత అధికారం లో 48వ స్థానం 3)విద్యాభ్యాసంలో 107 వ స్థానం నిలిచిన భారత దేశం 4)వైద్య రంగములో అట్టడుగు 146వ స్థానములో వుంది. సమానత్వ సూచిలో 135వస్థానములో ఉన్న మనదేశం కంటే కేవలం 11 దేశాల మాత్రమే మన కంటె వెనుక బడి ఉన్నాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ 'నేపాల్ లాంటి చిన్న దేశాలు స్త్రీ' పురుష సమాన త్వంలో వ ం న క ం టే ముందు ఉన్నాయి.

### లోకసభ మహిళా సభ్యులు

మన దేశంలో 543 పార్లమెంట్ సభ్యులు ఉంటే మహిళా సభ్యులు లోకసభలో .81 మంది రాజ్యసభలో 29 మంది మహిళా ఎంపిలు వున్నారు . మొత్తం మహిళా సభ్యులు14.9 శాతం మాత్రమే వున్నారు. మొదటి లోకసభలో మహిళా ఎంపిల సంఖ్య22 కాగా ప్రస్తుత లోకసభలో మహిళా ఎంపి లసంఖ్య 81మాత్రమే వుంది.లిమాటలకే పరిమితమైన మహిళా సాధికారితలి అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికా రితను మాటలకే పరిమితం చేశాయి. శుష్క వాగ్దానాలు శూన్య హస్తాల తో మహిళా ప్రాతినిధ్యం పెంచడానికి కృషి చేయలేదు. శాసన నిర్మాణ వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యం అతి తక్కువగా వుంది. మన పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళాల వాటా 15 శాతం లోపే వుంది .ప్రస్తుత లోకసభలో 81 మంది రాజ్యసభలో 29 మంది మహిళా ఎంపిలున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళా ఎమ్మెల్యే సగటు 8 శాతంలోపే. తాజా పరిణామాలు చట్టసభల్లో స్త్రీల ప్రాతినిధ్యం మహి ళా రిజర్వేషన్ మీద చర్చకు దారితీసాయి.న్యాయ శాఖ మంత్రి లోకసభలో వెల్లడించిన గణాంకాలు రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని ప్రస్ఫుటం చేశాయి. ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదం నినాదంగా నేలి మిగిలిపోయింది ? స్త్రీలు పురుషులతో సమా నంగా అభివృధి చెందడం లేదు.అన్ని రంగాలలో స్త్రీ పురుష వివక్ష రాజ్యమేలుతుంది.

### మహిళా బిల్లు అనవసర జాప్యం

జనాభాలో సగ బాగం వున్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్స్ చట్టం చేయడానికి రాజకీయ పార్టీల నేతలు మీన మేశాలు లెక్కిస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నారు. మహిళలకు ఒక సారి సీట్లు రిజర్వ్ చేస్తే శాశ్వతంగా తమకు అధికారం దక్కధన్నభావన మహిళా బిల్లు ఆమోదం గాకుండా అడ్డు పడుతుంది.1996 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు .అనేక పరిణామాలు అపరిమిత ఆలస్యం తర్వాత2010 లో బిల్లును రాజ్యసభ ఆమోదించింది. నాటి లోకసభ కాల పరిమితి తీరిపోవడంతో ఆ బిల్లు అమలుకు నోచుకోలేదు.ఇటీవల కాలములో మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ పెరిగింది. లింగ సమానత్వం ద్వారా స్త్రీ' పురుషుల కు సమన్యాయం కలిపించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు తేవడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం అనే సాకుతో ఆలస్యం చేయడం గమనార్హం.లిరాజకీయ పార్టీలు మహిళలకు టికెట్ల కేటాయింపులో ధంద్వ వైఖరిలి మహిళా సాధికారిత సాధనకు కట్టుబడి వున్నామని మహిళా సంక్షేమమే మానవ సంక్షేమమని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని ఎన్నికల మేనిఫెస్టోల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించి మహిళలకు ఉచిత విద్య 'బాలికలకు ఉచితంగా సైకిల్లు ఇవ్వడం కంప్యూటర్' లాప్టాప్ లు ఇవ్వడం ఉచితాల ప్రకటనల్లో పోటీ పడుతున్న రాజకీయ పార్టీలు మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ఉదాసీనత ను సాచివేత వైఖరిని అవలంబించడం శోచనీయం

### ప్రపంచ దేశాలు మహిళా ప్రాతినిధ్యం

2022 లెక్కల ప్రకారం అమెరికా' ఐరోపా 'సహారా ఎడారికి 'దక్షిణాన వుండే సబ్ సహారా 'ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలు ఎంపిలు గా వున్నారు. నేపాల్ లో 34 శాతం బంగ్లాదేశ్ 21 శాతం పాకిస్థాన్ 20 శాతం భూటాన్ 17 శాతం మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి.ఆసియా దేశాల్లో 19.2 శాతం అరబ్ దేశాల్లో 18.4 శాతం పసిఫిక్ దేశాల్లో 13.5 శాతం వుంది. మాన దేశంలో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎంపిలు వున్నారు. ప్రపంచం మొత్తం మీద కేవలం రెండు దేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతిని ధ్యం కలిగి వున్నారు.2016జూన్ గణాం కాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బోలివియా లో 53.1 శాతం వుండగా 30 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం గల.దేశాల సంఖ్య పెరిగింది. రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికీ 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. సతుల స్థానములో పతులు అధికారం చెలాయిస్తున్నారు.

### ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు

రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో కచ్చితమైన శాతాన్ని రిజర్వ్ చేస్తెనే ఆయా పార్టీల గుర్తింపు కొనసాగుతుందనే నిబంధన ఎన్నికల కమిషన్ విధించాలని గిల్ ఫార్ములా సిఫారసు చేసింది.ఈ దిశగా ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి. అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్టు ఇచ్చి వారికి చట్ట సభల్లో సముచిత స్థానం ఇవ్వాలి.పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. .

### మహిళలు పథకాలు

సాక్షరత భారత్ 'జన శిక్ష సంస్థాన్ స్వాధార్ యోజన స్త్రీ శక్తి పురస్కార్ యోజన భేటీ భచావో భేటీ పడావో విద్యాభివృద్ధి పథకాలు ఆరోగ్యం తాగు నీరు ఆర్థిక స్వావలంబన ' లింగ సమా నత్వం 'మహిళా సాధికారతకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి.

సమర్ధత ' నైపుణ్యాలతో స్త్రీ పురుషుల మధ్య విచక్షణను కట్టడి చేయాలి. మహిళా రాజకీయ ప్రాతినిధ్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం చెయ్యాలి.

### మహిళలు చైతన్య సదస్సులు

ప్రభుత్వం ప్రసార సమాచార శాఖ మహిళా హక్కులు మహిళా చట్టాల మీద మహిళా సంఘాలకు శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.న్యాయ సాధికారిత సంస్థ అద్వైర్యంలో మహిళల రాజ్యాంగ హక్కుల రక్షణ సివిల్' క్రిమినల్ హక్కుల రక్షణకు 'భద్రతకు ఉచిత న్యాయ సేవలు అందించి మహిళకు సామాజిక న్యాయం సమకూర్చాలి. షీ టీములు' సఖీ సెంటర్స్.మహిళా హక్కులపై అవగాహన కల్పించాలి.

### చట్టాలు విశ్వసనీయత

కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన చట్టాలు హక్కులు తమ రక్షణకు ఉపయోగ పడతాయని విశ్వాసం స్త్రీలకు కలిపించాలి. మహిళలకు విద్య 'వైద్యం పోషకాహారం అన్ని రంగాలలో సరైన న్యాయం కల్పించాలి. మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్స్ ఉపయోగపడతాయి. మానవీయ కోణంలో లింగ సమానత్వం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక మహిళాభివృది వ్యూహాలను రూపొందించింది అమలు చేయాలి.


**– నేదునూరి కనకయ్య, 9440245771**

### మహిళా చైతన్యమే శ్రీరామరక్ష

మహిళా సంఘాలు స్వశక్తి మహిళా గ్రూపులు డ్వాక్రా మహిళలు ప్రతి గ్రామ పంచాయితీ స్థాయిలో వున్న తల్లుల సంరక్షణ సంఘాలు పొదుపు సంఘాల ప్రతి నెల జరిగే సమావేశాల్లో మహిళా సాధికారిత సాధన మహిళల రాజకీయాల పట్ల చర్చించి అవగాహన పెంచుకోవాలి.ప్రతి గ్రామంలో మహిళల చేత మధ్యపాన నిషేధ కమిటీలు ఏర్పాటు చేసి మధ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలను చైతన్య పరచాలి.మహిళా లోక చైతన్యమే మహిళకు శ్రీరామరక్ష.

### ప్రభుత్వం మహిళా సాధికారిత

- కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల మంత్రివర్గములో మహిళలకు స్థానం ఇవ్వాలి . నీతి ఆయోగ్ లాంటి ఉన్నత స్థాయి సంస్థల్లో రాజకీయ నిర్ణయాలలో స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యాన్ని కలిపించాలి .
- లింగ వివక్షతలి స్త్రీ పురుషుల ఉపాధి 'ఉదోగ కల్పనలో వున్న అసమానతలు లింగ 'వివక్షత రూపుమాపాలి.
- వ ఎహిళా సాధికారిత సాధనకు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అనువైన వాతావరణాన్ని సృష్టించాలి.
- మహిళల మీద బాలికల మీద జరుగుతున్న హింస అత్యాచారాలను అరికట్టాలి.
- స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి.
- ప్రజా జీవితంలో రాజకీయ ఆర్థిక సామాజిక నిర్ణయాలలో శాసన నిర్మాణములో మహిళలకు క్రియా శీల ప్రాతినిధ్యంకల్పించాలి.స్త్రీలకు పురుషులతో పాటునాయకత్వానికి సమాన అవకాశాలు కల్పించాలి.
- మహిళా సాధికారిత అనేది కేవలం లింగ సమానత్వానికి సంబంధించిన అంశమే కాదు.ఇది సామాజిక పురోగతికి కీలకం.
- మహిళా సాధికారిత ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గి సుస్తిరాభి వృద్ధి తో కాలుష్య రహిత పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుంది.
- మహిళలు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.మహిళలు నాయకత్వ లక్షణాలు పె%శీ%పొందించుకోవాలి.
- మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి. పాలనా సంస్థల్లో సహకార ఉద్య మంలో పౌర ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలి.
- ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించి భంగపడకుండ మహిళలు తమ హక్కుల రక్షణ భద్రత సంరక్షణ సంక్షేమ పథకాల మీద చట్టాల మీద అవగాహన చైతన్యం పెంచుకోవాలి.
- ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రత్యక్ష ఎన్నికల్లో1/3 వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తూ ప్రవేశ పెట్టిన చట్టాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలి.
- రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో టికెట్లు ఇవ్వడానికి పార్టీల పరంగా విధి 'విధానాలు 'నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకోవాలి.
- రాజకీయ పార్టీలు అనుబంధ విభాగాలలో పార్టీల రాష్ట్ర 'జిల్లా స్థాయి ఆఫీస్ భేరెర్లలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి.
- మహిళలు వివక్షలి మహిళలను కించ పరిచే అన్ని రకాల వివక్షలను రూపుమాపాలి.
- స్త్రీలను చిన్న చూపు చూసే సమాజ పరిస్థితులు మారాలి. మహిళల పట్ల గౌరవం పెరగాలి.
- మహిళల పట్ల పురుషుల ఆలోచన వైఖరిలో మార్పురావాలి. లిమహిళా మానవ నిర్మాతలి మహిళా మానవ నిర్మాత అనే స్పృహ పెరగాలి.
- లింగ సమానత్వం సమాన వేతన చట్టం 'గృహహింస చట్టం' వుమెన్ ట్రాఫికింగ్' చట్టం అత్యాచారాల నిరోధ చట్టం' బాల్యవివాహాల నిషేధ చట్టం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన హిందూకొడ్ బిల్లును అమలు చేయాలి
- 'మహిళల పై అత్యాచారాలు 'ఆసిడ్ 'దాడులు అరికట్టాలి.
- దిశా 'నిర్భయ చట్టం అమలుకు ఫాస్ట్ ట్రాక్కోర్టులు ఏర్పాటు చెయ్యాలి.
- పోలీస్ సేషన్ లో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళ సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి.
- జాతీయ' రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర ప్రతిపత్తితో కూడుకున్న" మహిళా కమిషన్స్ "ఏర్పాటు చేసి మహిళా కు సత్వర న్యాయం జరిగే వ్యవస్థను బలోపేతం చెయ్యాలి.
- జాతీయ మహిళా విధానం 2001 ను అమలు చెయ్యాలి.
- ఆడ' మగ అనే విచక్షణ పాటించకుండా స్త్రీ పురుషులు ఇద్దరు సమాజ ప్రగతి రథానికి చక్రాలలాంటి వారని సమాజం భావించాలి.
- సాంప్రదాయకంగా మహిళలు ఇంటికి ఇంటి వ్యవహారాలకు పరిమితం కావాలన్న భావన కుటుంబాలు విడనాడాలి.
- స్త్రీ పురుష సమానత్వం సమాన అవకాశాల కల్పన కుటుంభం నుండే ప్రారంభం కావాలి.
- నూతన విద్యా విధానంలో లింగ వివక్షత స్త్రీ 'పురుష ' సమానత్వం సమాన అవకాశాల మీద పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టీ విద్యార్థి దశలోనే లింగ సమానత్వ సాధనకు ఉపకరించే విద్యా పాలన సంస్కరణలు అమలు చెయ్యాలి.





## అతని వల్లే ఇంగ్లండ్‌కు ఘోర పరాజయం: బీసీసీఐ అధ్యక్షుడు

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ దూకుడే ఆ జట్టు పరాజయాలకు కారణమైందని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. మరోవైపు రోహిత్ శర్మ ఓపిక వల్లనే ఈ సిరీస్‌ను భారత్ సొంతం చేసుకోగలిగిందని అభిప్రాయపడ్డారు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ చివరి మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1తో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ధర్మశాల వేదికగా గురువారం ప్రారంభమైన ఆఖరి మ్యాచ్‌కు హాజరైన రోజర్ బిన్నీ.. మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సిరీస్‌లో బెన్ స్టోక్స్ చాలా దూకుడుగా వ్యవహరించాడు. కొన్ని మ్యాచ్లో ఈ జట్టు పరాజయానికి అతని దూకుడే ప్రధాన కారణం. పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ చేయకుండా భారత స్పిన్నర్లపై ఎదురు దాడికి దిగడం ఆ జట్టు ఓటమిని శాసించింది. మరోవైపు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం వ్యూహాత్మక వ్యవహరించాడు. అతను కోరుకున్నది బౌలర్ల నుంచి రాబట్టగలిగాడు. ఇంగ్లండ్ తమ వ్యూహాన్ని మార్చుకుందని నేను భావించడం లేదు. తొలి టెస్టు మ్యాచ్లో ఎలా దూకుడుగా ఆడారో.. అదే అప్రోచ్‌ను కొనసాగించారు. కానీ రోహిత్ శర్మ మాత్రం ఓపికగా ఉన్నాడు. ఎందుకంటే సునాయసంగా గెలవాల్సిన తొలి టెస్ట్‌ను ఓడిపోవడంతో.. తర్వాతి రెండు టెస్ట్లో ఓపికగా ఉండి విజయం సాధించాడు. ఇరు జట్ల కెప్టెన్ల మధ్య ఉన్న తేడా ఇదే.'అని రోజర్ బిన్నీ అభిప్రాయపడ్డారు. చివరి టెస్ట్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 57.4 ఓవర్లలో 218 పరుగులకు కుప్పకూలింది.

## 9 మ్యాచ్‌లలో1000 పరుగులు..

# రికార్డ్ సృష్టించిన యశస్వి!

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన జోరును కొనసాగిస్తున్నాడు. ఇంగ్లండ్తో ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్లో యశస్వి జైస్వాల్ రికార్డుల మోత మోగించాడు. టెస్ట్ క్రికెట్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన తొలి ఆసియా బ్యాటర్గా యశస్వి జైస్వాల్ రికార్డు సాధించాడు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ, రోహిత్ శర్మ రికార్డులను అధిగమించాడు. 9 మ్యాచ్లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించగా.. వినోద్ కాంబ్లీ 12 మ్యాచ్లో 1000 పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ల పరంగా.. వినోద్ కాంబ్లీనే జైస్వాల్ కన్నా ముందున్నాడు. అతను 14 ఇన్నింగ్స్లో ఈ ఫీట్ సాధించగా.. యశస్వి జైస్వాల్ 16 ఇన్నింగ్స్లో ఈ ఘనతను అందుకున్నాడు. రోహిత్ శర్మ 17 ఇన్నింగ్స్లో 1000 పరుగులు చేశాడు. ఓవరాల్గా డాన్ బ్రాడ్మన్ 7 మ్యాచ్లోనే 1000 పరుగులు చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్తో ఐదో టెస్ట్ తొలి ఇన్నింగ్స్లో షోయబ్ బషీర్ వేసిన 15వ ఓవర్ మూడో బంతిని బౌండరీ తరలించి యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు. ఈ రికార్డే కాకుండా ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా.. 700 ప్లస్ పరుగులు చేసిన తొలి భారత క్రికెటర్గా యశస్వి చరిత్రకెక్కాడు. తొలి ఇన్నింగ్స్(58 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సతో 57) హాఫ్ సెంచరీ చేసి వెనుదిరిగిన జైస్వాల్ ఓవరాల్గా..ఈ సిరీస్లో 712 పరుగులు చేశాడు.

ఈ క్రమంలో విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించాడు. 2016-17లో ఇంగ్లండ్తో సొంతగడ్డపై ఇంగ్లండ్తో జరిగిన నాలుగు టెస్ట సిరీస్లో విరాట్ కోహ్లీ 655 పరుగులు చేశాడు. తాజాగా యశస్వి జైస్వాల్ 712 పరుగులతో అతన్ని అధిగమించాడు. రెండో ఇన్నింగ్స్లో 41 పరుగులు చేస్తే ఇరు జట్ల మధ్య జరిగిన టెస్ట్ సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా నిలవనున్నాడు.



ఈ క్రమంలో ఇంగ్లండ్ దిగ్గజ బ్యాటర్ గ్రహమ్ గూచ్(752), జోరూట్(737)లను అధిగమిస్తాడు. మరో 62 పరుగులు చేస్తే ఓ టెస్ట్ సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్గా నిలవనున్నాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ బ్యాటర్లు సునీల్ గవాస్కర్, రికార్డులను అధిగమించనున్నాడు. సునీల్ గవాస్కర్ 774, 732 పరుగులతో తొలి రెండు స్థానాల్లో ఉన్నాడు.



## దీప్తి శర్మ ఒంటరి పోరాటం

### ముంబై ఇండియన్స్ ఘన విజయం

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2024 సీజన్ ముంబై ఇండియన్స్ మరో విజయం సాధించింది. యూపీ వారియర్స్తో గురువారం జరిగిన మ్యాచ్లో సమష్టిగా రాణించిన ముంబై ఇండియన్స్ 42 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 160 పరుగులే చేసింది. నాట్ సీవర్ బ్రంట్(31 బంతుల్లో 8 ఫోర్లతో 45), అమెలియా కేర్(23 బంతుల్లో 6 ఫోర్లతో 39), హర్మన్ప్రీత్ కౌర్(30 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 33) రాణించారు. యూపీ వారియర్స్ బౌలర్లలో చమరి ఆటపట్టు(2/27) రెండు వికెట్లు తీయగా.. రాజశ్వేరి గైక్వాడ్, దీప్తి శర్మ, సైమా థాకోర్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 118 పరుగులే చేసి ఓటమిపాలైంది. దీప్తి శర్మ(36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సతో 53 నాటౌట్) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో షైకా ఇషాక్(3/27) మూడు వికెట్లు తీయగా.. నాట్ సీవర్ బ్రంట్(2/14), రెండు వికెట్లు పడగొట్టింది. షబ్నిమ్ ఇస్మాయిల్, హీలీ మాథ్యూస్, పూజా వస్త్రాకర్, సజీవన్ సజన తలో వికెట్ తీసారు. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్కు ఇది నాలుగో విజయం కాగా.. యూపీ వారియర్స్కు నాలుగో ఓటమి. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ పాయింట్స్ టేబుల్లో టాప్-2లోకి దూసుకెళ్లింది.

## కోహ్లితో పాటు...
## ఆ ఇద్దరికి నేను రుణపడి ఉంటా



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లితో పాటు చతేశ్వర్ పుజారా, అజింక్యా రహానేలకు తాను రుణపడి ఉంటానని వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. ఇంగ్లండ్తో ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్తో 100 మ్యాచ్ల మైలు రాయి అందుకున్న అశ్విన్.. ఈ ఫీట్ సాధించిన 14వ భారత ఆటగాడిగా చరిత్రకెక్కాడు. ఇక ధర్మశాల టెస్ట్ ప్రారంభానికి ముందు టీమిండియా మేనేజ్మెంట్ అశ్విన్ను ప్రత్యేక జ్ఞాపికతో సత్కరించింది. ఈ కార్యక్రమానికి అతని సతీమణి ప్రీతి నారయణ్, ఇద్దరు కూతుళ్లు కూడా హాజరయ్యారు. భారత ఆటగాళ్లంతా అశ్విన్కు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన అశ్విన్.. తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఈ ఘనతను అందుకోవడంలో తన కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపాడు. ఇక కుటుంబం తర్వాత తాను ఎవరికైనా ధన్యవాదాలు చెప్పాలంటే అది విరాట్ కోహ్లి, అజింక్యా రహానే, పుజారాలకేనని చెప్పాడు. తన 100 టెస్ట కెరీర్లో కోహ్లి షార్ట్ మిడ్ వికెట్లో.. పుజారా లెగ్ స్లిప్లో.. అజింక్యా రహానే స్లిప్లో ఫీల్డింగ్ చేశారని గుర్తు చేసుకున్నాడు.

'నేను బౌలింగ్ చేస్తున్నప్పుడు షార్ట్ మిడ్ వికెట్లో విరాట్ కోహ్లి.. లెగ్ స్లిప్లో పుజారా, స్లిప్లో అజింక్యా రహానేలు ఫీల్డింగ్ చేసేవారు. నా ఫ్యామిలీ తర్వాత నేను ఎవరికైనా ధన్యవాదాలు తెలపాలంటే ఈ ముగ్గురికే చెప్పాలి.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అంతకుముందు తన టెస్ట్ కెరీర్ గురించి మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. 'క్రికెట్ టోర్నీల్లో ఐపీఎల్కు ఉన్న ఆదరణ ప్రత్యేకం. అందుకు చాలా మంది కుర్రాళ్లు టీ20 క్రికెట్ ఆడి ఐపీఎల్లోకి రావాలనుకుంటున్నారు. వాళ్ల ఆశయం నెరవేరాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అయితే కుర్రాళ్లందరూ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. టెస్ట్ ఫార్మాట్ అనేది జీవితం నేర్పలేని పాఠాలను నేర్పిస్తోంది. నా దృష్టిలో టెస్ట్ క్రికెట్ అంటే.. జీవితానికి సరికొత్త అర్థాన్నిచ్చేది. ఈ ఫార్మాట్లోనే ఒత్తిడిని ఎలా తట్టుకోవాలి.. ప్రతికూలతలను ఎలా అధిగమించాలనే విషయాలు తెలుస్తాయి. ఈ 100వ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా నా మనసులో ఎన్నో భావోద్వేగాలు చెలరేగుతున్నాయి. నాతో పాటు చెన్నైలో కూర్చొని ఉన్న ఓ వ్యక్తి (అశ్విన్ తండ్రి) కూడా ఉద్వేగాలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉంటాడు. దురదృష్టవశాత్తూ.. ఆయన ఇక్కడికి రాలేదు. చిన్నతనంలో నా క్రికెట్ కిట్ బైక్ పెట్రోల్ ట్యాంక్ మీద పెట్టి.. ఆ తర్వాత నన్ను ముందు కూర్చోబెట్టుకొని కోచింగ్కు తీసుకెళ్లేవాడు. మా అమ్మ, తాత సహకారంతోనే ఆయన నన్ను ఈ స్థాయికి తీసుకురాగలిగారు. నా సతీమణిని పెళ్లి చేసుకునే సమయంలో ఈ ప్రయాణం ఎక్కడిదాకా వెళ్తుందో ఆమెకు తెలియదు. అయినా ప్రతీ అడుగులో నా వెన్నంటే ఉంది. నా ఇద్దరు పిల్లలు కూడా నన్ను బాగా అర్థం చేసుకున్నారు.'అని అశ్విన్ ఎమోషనల్ అయ్యాడు. ముఖ్యంగా తన తండ్రి రవిచంద్రన్ పాత్రను అశ్విన్ గుర్తు చేసుకున్నాడు.

## ఆ పీడకలను గిల్ మళ్లీ గుర్తుచేశాడు: గవాస్కర్



ధర్మశాల వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్టులో టీమిండియా సత్తాచాటుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్కు మన స్పిన్నర్లు చుక్కలు చూపిస్తున్నారు. తొలి రోజు ఆటలో రెండో సెషన్ ముగిసేసరికి ఇంగ్లండ్ 55 ఓవర్లకు ఎనిమిది వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ అయిదు వికెట్లతో సత్తాచాటాడు. రవిచంద్రన్ అశ్విన్ రెండు వికెట్లు పడగొట్టాడు.అయితే ఇంగ్లండ్కు శుభారంభం దక్కింది. తొలి వికెట్కు బెన్ డకెట్ (27; 58 బంతుల్లో), జాక్ క్రాలే (79; 108 బంతుల్లో) 64 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. క్రాలే కాస్త దూకుడుగా ఆడితే, డకెట్ సంయమనంతో పరుగులు చేశాడు. వీరిద్దరు కుదురుకోవడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. కానీ గిల్ స్టన్నింగ్ క్యాచ్తో ఇంగ్లండ్ మొదటి వికెట్ కోల్పోయింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్లో డకెట్ భారీషాట్కు యత్నించాడు. ఆఫ్సైడ్ వైపు బంతి గాల్లోకి లేచింది. వెంటనే శుభ్మన్ గిల్ కవర్ నుంచి కుడివైపు వేగంగా పరిగెత్తాడు. బంతిని గమనిస్తూనే పరిగెత్తుతూ క్యాచ్ను అద్భుతంగా ఒడిసిపట్టాడు. దాదాపు 20-25 యార్డ్స్ దూరం గిల్ వెనక్కి పరిగెత్తాడని వ్యాఖ్యాత రవిశాస్త్రి పేర్కొన్నాడు.అయితే గిల్ పట్టిన అద్భుత క్యాచ్ను చూశాక 2023 వన్డే వరల్డ్ కప్ భారత్-ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ గుర్తొచ్చిందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన షాట్ను ట్రెవిస్ హెడ్ ఇదే రీతిలో క్యాచ్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత ఇన్నింగ్స్ గమనం మారిపోయింది.

## 2024: టైటిల్ గెలిచిన జెర్సీతో

# సన్‌రైజర్స్ హైదరాబాద్

ఐపీఎల్ 2024 సీజన్కు సంబంధించిన కొత్త జెర్సీని సన్రైజర్స్ హైదరాబాద్ ఆవిష్కరించింది. సౌతాఫ్రికా టీ20 లీగ్లో తమ ఫ్రాంచైజీకి చెందిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జెర్సీనే ఐపీఎల్లో కొనసాగిస్తోంది. ఎయిడెన్ మార్క్రమ్ సారథ్యంలోని సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ వరుసగా రెండు సీజన్లలో టైటిల్ గెలిచింది. దాంతో తమకు అచ్చొచ్చిన జెర్సీనే ఐపీఎల్లో కొనసాగించాలని సన్రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్ నిర్ణయించింది. జెర్సీతో పాటు కిట్ మొత్తాన్ని ఐపీఎల్లో కొనసాగించనుంది. ఈ మేరకు గురువారం సన్రైజర్స్ జెర్సీని ఆవిష్కరించింది. సన్రైజర్స్ నయా జెర్సీని ధరించిన వెటరన్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ఫోటోనూ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. 'మా కొత్త జెర్సీ ఇదే'అంటూ క్యాప్షన్గా పేర్కొంది. బ్లాక్ మాస్కతో కూడిన ఈ ఆరెంజ్ కలర్ జెర్సీపై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. జెర్సీలు మారిస్తే టైటిళ్లు రావని, మంచి కోర్ టీమ్పై ఫోకస్ పెట్టాలని కొందరంటే.. 'సౌతాఫ్రికా టీ20 లీగ్ జెర్సీ కావాలి గానీ.. మార్క్రమ్ మామ కెప్టెన్సీ వద్దా? ఇదెక్కడని న్యాయం?'అని సెటైర్లు పేల్చుతున్నారు. ఐపీఎల్ 2024 సీజన్ కోసం సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్గా ప్యాట్ కమిన్స్ను నియమించిన విషయం తెలిసిందే. గతేడాది కెప్టెన్గా జట్టును నడిపించిన ఎయిడెన్ మార్క్రమ్ను సారథ్య బాధ్యతల నుంచి తప్పించింది. ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలంలో ప్యాట్ కమిన్స్ను రూ. 20.50 కోట్ల రికార్డు ధరకు కొనుగోలు చేసిన సన్రైజర్స్.. బ్యాటింగ్, బౌలింగ్ చేయడంతో పాటు వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కావడంతో అతనికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. అయితే ప్యాట్ కమిన్స్కు ఐపీఎల్లో సరైన రికార్డు లేకపోవడం అభిమానులను కలవరపెడుతోంది. దేశీయ ఆటగాళ్లపై ఫోకస్ పెట్టకుండా విదేశీ ఆటగాళ్లపైనే సన్రైజర్స్ హైదరాబాద్ కోట్లు కుమ్మరించడంతో అభిమానులు పెద్దగా అంచనాలు పెట్టుకోవడం లేదు. గత 6 సీజన్లుగా సన్రైజర్స్ హైదరాబాద్ దారుణంగా విఫలమైంది. ముఖ్యంగా గత మూడు సీజన్లుగా పాయింట్స్ టేబుల్లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఇప్పటికే హైదరాబాద్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్ ప్రాక్టీస్ క్యాంప్ ప్రారంభించగా.. కుర్రాళ్లంతా ఈ శిబిరంలో పాల్గొని ప్రాక్టీస్ చేస్తున్నారు. మార్చి 22 నుంచి ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభం కానుండగా.. సన్రైజర్స్ హైదరాబాద్ తమ తొలి మ్యాచ్ను మార్చి 23న కోల్కతా నైట్రైడర్స్తో కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆడనుంది.



## అతని వల్లే ఐదు వికెట్లు తీసా



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సహకారంతోనే ఇంగ్లండ్తో చివరి టెస్ట్లో ఐదు వికెట్ల ఘనతను అందుకున్నానని కుల్దీప్ యాదవ్ తెలిపాడు. తన కష్టానికి దక్కిన ప్రతిఫలం ఈ ప్రదర్శనని చెప్పిన కుల్దీప్.. పేస్ను మెరుగుపరుచుకోవడం ఉపయోగపడిందన్నాడు. ధర్మశాల వేదికగా గురువారం ప్రారంభమైన చివరి టెస్ట్లో కుల్దీప్ యాదవ్(5/72) ఐదు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. అతని ధాటికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 218 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ జాక్ క్రాలీ(108 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్తో 79)అంతా విఫలమయ్యారు. కుల్దీప్ తన సంచలన బౌలింగ్తో జాక్ క్రాలీతో పాటు బెన్ డక్కెట్, ఓలీ పోప్(11), జానీ బెయిర్ స్టో(26), బెన్ స్టోక్స్(0)లను పెవిలియన్ చేర్చాడు. తొలి రోజు ఆట అనంతరం తన ప్రదర్శనపై మాట్లాడిన కుల్దీప్ యాదవ్.. అశ్విన్ సూచనలు ఉపయోగపడ్డాయని చెప్పాడు. 'నా గేమ్ను నేను ఆస్వాదించాను. నిజాయితీగా చెప్పాలంటే 2021లో సర్జరీ జరిగిన అనంతరం నేను చాలా కష్టపడ్డాను. ఆ కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఈ ప్రదర్శన. ముఖ్యంగా నా పేస్పై ఫోకస్ పెట్టాను. భారత్లో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు బంతులు వేగంగా వేయడం చాలా ముఖ్యం. ప్రస్తుతం నేను నా బౌలింగ్ను ఆస్వాదిస్తున్నాను. నేను తీసిన ఐదు వికెట్లలో జాక్ క్రాలీని ఔట్ చేయడం సంతోషాన్నిచ్చింది.

ఎందుకంటే ఈ సిరీస్లో అతను అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. స్పిన్ను బాగా ఆడగలడు. వికెట్ గురించి ఆలోచించకుండా నా నైపుణ్యం, వేరియేషన్, లెంగ్త్పైనే ఫోకస్ పెడుతాను. వికెట్ ఎలా ఉందనే విషయాన్ని అస్సలు పట్టించుకోను. సరైన ప్రదేశాల్లో బౌలింగ్ చేయడంపైనే ఫోకస్ పెడుతాను. ఓలి పోప్ కాస్త ముందుగానే స్టెప్ ఔట్ అయ్యాడు. అప్పటికే ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్.. అతను స్టెప్ అవుతున్నాడని చెప్పారు. అతను సౌకర్యవంతగా లేడన్నారు.

## స్పిన్ ఉచ్చులో ఇంగ్లండ్ విలవిల

### స్వల్ప స్కోరుకే ఆలౌట్



ధర్మశాల వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్టు తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ 57.4 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. కుల్దీప్ యాదవ్ (5/72), రవిచంద్రన్ అశ్విన్ (4/51) ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు వణికిపోయారు. పెవిలియన్కు క్యూ కట్టడానికి పోటీపడ్డారు. జాక్ క్రాలే (79; 108 బంతుల్లో) మినహా మిగిలిన ఇంగ్లిష్ బ్యాటర్లందరూ తేలిపోయారు.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్కు శుభారంభమే దక్కింది. తొలి వికెట్కు బెన్ డకెట్ (27; 58 బంతుల్లో)తో కలిసి జాక్ క్రాలే 64 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. క్రాలే కాస్త దూకుడుగా ఆడితే, డకెట్ సంయమనంతో పరుగులు చేశాడు. వీరిద్దరు కుదురుకోవడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. కానీ గిల్ స్టన్నింగ్ క్యాచ్తో డకెట్ వికెట్ కోల్పోయాడు. ఆ తర్వాత వచ్చిన పోప్ (11; 24 బంతుల్లో)తో కలిసి క్రాలే ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. ఓ దశలో 100/1తో ఇంగ్లండ్ మెరుగైన స్థితిలోనే నిలిచింది.

# గామి ప్రేక్షకులు గర్వపడే సినిమా : విశ్వక్ సేన్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో గ్రాండ్గా ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. హీరో అడివి శేష్ ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఈ వేడుకు విచ్చేసిన శేష్ భాయ్, అజయ్ అన్న, హను రాఘవపూడిగారు , అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. దర్శకుడు విద్యాధర్ మాటల్లోని నిజాయితీని నమ్మాను. దాని ఫలితమే నా జీవితంలోకి గామి లాంటి సినిమా వుంది. జీవితంలో నేను కలసి అత్యంత నిజాయితీ గల వ్యక్తి విద్యాధర్. ఈ సినిమాతో విద్యా లాంటి స్నేహితుడిని సంపాదించుకున్నాను. డీవోపీ విశ్వనాథ్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. సినిమా విడుదల తర్వాత తన గురించి ప్రేక్షకులు చాలా గొప్పగా మాట్లాడుకుంటారు. ఒక మంచి సినిమా దాని లక్ష్యాన్ని అది చేరుకుంటుదనే నమ్మకంతో మొదలు పెట్టాం. విక్కీ అన్న ప్రాజెక్ట్ లోకి రావడంతో మా నమ్మకం నిజమైయింది. ఆయన రావడంతో సినిమా స్కేల్ పెరిగింది. నరేష్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సంగీతం కథలో లీనం చేస్తుంది. హారిక అద్భుతంగా నటించింది. సమద్ పాత్ర కూడా ఆకట్టుకుంటుంది. చాందినీ గ్రేట్ కోస్టార్. షూటింగ్ లో వాష్ రూమ్ యాక్సిస్ వుండపోవడం వలన తను ఉదయం నుంచి సాయంత్రం వరకూ నీరు తాగేది కాదు. తన డెడికేషన్ కి హ్యాట్సప్. ఆలోచనతో మొదలై మనసులో నిలిచిపోయే సినిమా ఇది. చాలా నిజాయితీగా చాలా రిస్క్లు తీసుకున్నాం. అవన్నీ ఫలితాన్ని ఇచ్చాయి. దేవుడు కూడా చూశాడని భావిస్తున్నాను. లీప్ ఇయర్లో ట్రైలర్ రిలీజ్ కావడం, మహాశివ రాత్రికి సినిమా విడుదల కావడం మేము ప్లాన్ చేయలేదు. మా నిజాయితీకి ఎదో సూపర్ పవర్ యాడ్ అయ్యింది. సినిమా చూసినప్పుడు మనసు బరువెక్కింది. చాలా అనందంగా గర్వంగా అనిపించింది. కొత్తరకం సినిమా చూడాలనుకునే ప్రేక్షకులకు ఈ సినిమా గొప్ప సంతృప్తిని ఇస్తుంది. ప్రేక్షకులకు గర్వపడే సినిమా అవుతుంది. రీకాల్ వాల్యు వుంటుంది. ఇంటికి వెళ్ళిన తర్వాత కూడా మిమ్మల్ని హాంట్ చేస్తుంది. మార్చి 8న థియేటర్స్కి వచ్చేయండి. ఈ గామిని ప్రేక్షకులు గొప్ప గమ్యానికి చేరుస్తారని మా టీం అంతా నమ్ముతున్నాం అన్నారు.

## గామా అవార్డుల్లో బేబి



దుబాయ్ లో ఘనంగా జరిగిన గామా అవార్డ్స లో బెస్ట్ యాక్టర్ గా అవార్డ్ దక్కించుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ. బేబి సినిమాలో ఆయన హార్ట్ టచింగ్ పర్ ఫార్మెన్స్ కు గామా అవార్డ్ సొంతమైంది. ఆనంద్కు ఇదే ఫస్ట్ బిగ్ అవార్డ్. నటుడిగా ఆనంద్ ప్రతిభకు దక్క బోయే అవార్డ్సకు ఇదే ఫస్ట్ స్టెప్గా భావించవచ్చు. దొరసాని సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఆనంద్ దేవరకొండ ఫస్ట్ సినిమాతోనే ఒక మంచి ప్రయత్నం చేశాడనే పేరు తెచ్చుకున్నాడు. మిడిల్ క్లాస్ మెలొడీస్, పుష్పక విమానం వంటి సినిమాలతో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు. సినిమా రిజల్ట్తో పనిలేకుండా రొటీన్, రెగ్యులర్ ఫార్మేట్ కమర్షియల్ సినిమాలకు భిన్నమైన మూవీస్ చేస్తూ నటుడిగా పేరు తెచ్చుకున్నాడు. గతేడాది ప్రేక్షకుల ముందుకొచ్చిన బేబి సినిమా ఆనంద్ దేవరకొండకు బిగ్ బ్లాక్ బస్టర్ ఇచ్చింది. ఈ సినిమాలో భగ్న ప్రేమికుడిగా ఆనంద్ నటన ప్రేక్షకుల మనసులను తాకింది. గామా అవార్డ్స లో బేబి సినిమాకు బెస్ట్ యాక్టర్గా అవార్డ్ దక్కడం ఆనంద్ పడిన కష్టానికి, ఆయన నట ప్రతిభకు దక్కిన బహుమతి అనుకోవచ్చు. ఈ అవార్డ్ ఇచ్చిన స్ఫూర్తితో మరిన్ని మంచి సినిమాల్లో ఆనంద్ నటించబోతున్నాడు.

## ప్రసన్న వదనం టీజర్ అదిరిపోయింది - సాయి రాజేష్



యంగ్ ట్యాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఈ సినిమా ఫస్ట్ లుక్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ టీజర్ని గ్రాండ్గా లాంచ్ చేశారు. డైరెక్టర్ సాయి రాజేష్ ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సుహాస్ తన అమ్మ నాన్నల ఫోటోని గుర్తుపట్టని హాస్పిటల్ సీన్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ప్రేక్షకులని కట్టిపడేసింది. టీజర్ లో చూపించిన పాత్రల మొహాలపై బ్లర్ ఎఫెక్ట్ తో ప్రజెంట్ చేసి, తర్వాత ఈ కథ వెనుక వున్న అసలు కాన్సెప్ట్ ని రివిల్ చేశారు. 'ఫేస్ బ్లైండ్ నెస్' నేపథ్యంలో ఈ కథ ఉండబోతుంది. దర్శకుడు కాన్సెప్ట్, క్రైమ్ ఎలిమెంట్స్ని స్క్రీన్ ప్లే లో బ్లెండ్ చేసిన విధానం చాలా ఆసక్తికరంగా వుంది. సుహాస్ గతంలో ఎన్నడూ చేయని ఇంటెన్స్ పాత్రలో కనిపించారు. తన సహజమైన నటనతో మెస్మరైజ్ చేశారు. వైవా హర్ష, నందు, నితిన్, హర్ష వర్ధన్ పాత్రలు కూడా కీలకంగా కనిపించాయి. టీజర్ కి విజయ్ బుల్గానిన్ అందించిన నేపథ్య సంగీతం సస్పెన్స్ ని మరింత ఎలివేట్ చేసింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. మొత్తానికి టీజర్ యూనిక్ కాన్సెప్ట్, సస్పెన్స్ ఎలిమెంట్స్ తో చాలా క్యురియాసిటీ పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ.. టీజర్ అద్భుతంగా వుంది. కథలోని పాయింట్ అదిరిపోయింది. టీజర్ చాలా నచ్చింది. సుకుమార్ గారి అసోసియేట్ అర్జున్ ఈ సినిమాని డైరెక్టర్ చేయడం చాలా ఆనందంగా వుంది. టీజర్ చాలా నమ్మకాన్ని ఇచ్చింది. టీజర్ లో అందరూ బాగా చేశారు. విజయ్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. కథ నచ్చితే మ్యూజిక్ చేసే కంపోజర్ తను. మణికంఠ కలర్ ఫోటోకి సహ నిర్మాతగా చేశాడు. తనకి సినిమా అంటే పాషన్. ఈ సినిమా విజయం సాధిస్తే తను మరింత దూకుడుగా సినిమాలు చేస్తాడు.

## వెయ్ దరువెయ్లో సాయి రామ్ శంకర్ ఫుల్ ఎనర్జీని చూడబోతోన్నారు.. హరీష్ శంకర్

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా సాయి తేజ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద దేవరాజు పొత్తూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్. లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో వస్తున్న ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం బాధ్యతల్ని నవీన్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. వెయ్ దరువెయ్ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో.. హరీష్ శంకర్ మాట్లాడుతూ.. కేవీఆర్గారు మాట్లాడితే నేరుగా గుండెకు తాకుతోంది. ఇంత తక్కువ టైంలో



నిర్మాత దేవరాజ్ గారు, దర్శకుడు నవీన్ రెడ్డి గారు ఈ సినిమాను గొప్పగా తీశారు. సాయి రామ్ శంకర్ నాకు బ్రదర్ లాంటి వాడు. అతని ఫుల్ ఎనర్జీని ఈ చిత్రంలో చూడబోతోన్నారు. ఈ సినిమాలోని పాటలు, లిరిక్స్ బాగున్నాయి. భీమ్స్ మంచి పాటలే కాదు.. మంచి మాటలు కూడా మాట్లాడ తాడని తెలిసింది. ఈ సినిమాలో కామారెడ్డి నుంచి హీరో వస్తాడు. కానీ కామారెడ్డి నుంచి హీరోలే వస్తారని కేవీఆర్గారు నిరూపించారు. మార్చి 15న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయాలి అని అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కేవీ రమణా రెడ్డి మాట్లాడుతూ.. తక్కువ డబ్బుతో ఎక్కువ ఆనందాన్ని సినిమా ఇస్తుంది. సినిమా అనేది వ్యసనం కాదు. హరీష్, మాలా శ్రీ ప్రేమ ఖైదీ సినిమా కోసం ఆడిషన్కి వెళ్లాను. ప్రభాస్ శ్రీను, సత్యం రాజేష్ వంటి హాస్యనటులంటే నాకు చాలా ఇష్టం. ఒక సినిమా హిట్టయితే ఎన్నో కుటుంబాల్లో సంతోషం నిండుతుంది. వచ్చిన సక్సెస్ను కాపాడుకోవడానికి చాలా కష్టప డాల్సి ఉంటుంది. నన్ను ఈవెంట్కు పిలిచినందుకు థాంక్స్. సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి అని అన్నారు. నిర్మాత దేవరాజ్ మాట్లాడుతూ.. మా ఈవెంట్కు గెస్టుగా వచ్చిన హరీష్ శంకర్ గారికి, కేవీఆర్ గారికి థాంక్స్. మా సినిమా మార్చి 15న రాబోతోంది. అందరూ చూసి విజయాన్ని అందించాలి అని అన్నారు.

## ఏప్రిల్ 12న రోటి కపడా రొమాన్స్



హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఈచిత్రానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేది ఖరారు ప్రెస్మీట్ను బుధవారం జరిగింది. ఈ సంద ర్భంగా నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ కథను నమ్మి ఎమోషనల్గా ఫీల్ అయి చేసిన సినిమా ఇది. నేను మొదట్నుంచి కంటెంట్ను నమ్మి సినిమాలు చేస్తూ వచ్చాను. ప్రేక్షకులు కూడా నాకు అన్ని విధాలా సపోర్ట్ చేశారు. ఈ కథను కూడా ఇష్టపడి, నమ్మి చేస్తున్న సినిమా ఇది. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. తప్పకుండా చిత్రం జనాదరణ పొందుతుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ దర్శకుడి కావాలన్న నా 15 ఏళ్ల కల నాకు ఈ సినిమాతో తీరుతుంది. మొదట్నుంచీ తన సంస్థలో ప్రతిభగల నటీనటులను, సాంకేతిక నిపుణులకు సపోర్ట్ చేసే వేణుగోపాల్ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్స్ చెబుతున్నాను. ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం వుంది. అయితే కమర్షియల్గ ఏ రేంజ్ హిట్ అన్నది మాత్రమే ఇప్పుడే చెప్పలేను. ఇది అందరూ అనుకున్నట్లు కేవలం ఎంటర్టైన్మెంట్ సినిమానే కాదు, అన్ని రకాల ఎమోషన్స్ ఈ చిత్రంలో వున్నాయి.

## భీమా నుంచి పవర్ ప్యాక్డ్



మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ భీమా. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. టీజర్, ట్రైలర్, పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ 'ది రేజ్ ఆఫ్ భీమా' ట్రాక్ ని విడుదల చేశారు. స్టార్ కంపోజర్ రవి బస్రూర్ పవర్ ప్యాక్డ్ ట్రాక్ గా స్వరపరిచారు. హై ఎనర్జిటిక్ బీట్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి. రవి బస్రూర్, సంతోష్ వెంకీ లిరిక్స్ అందించడంతో పాటు హై ఆక్టేన్ వోకల్స్ పాడారు. భీమా క్యారెక్టర్ పై చిత్రీకరించిన ఈ పాటలో హై పవర్డ్ అవతార్ లో అలరించారు గోపిచంద్. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. భీమా మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

## లండన్లో ప్రారంభమైన దీన్ తననా



లండన్లో తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తోన్న ద్విభాషా చిత్రం ప్రారంభమైంది. పవన్ కల్యాణ్ బ్రో చిత్రంలో సాయిధరమ్ తేజ్ తమ్ముడిగా మంచి మార్కులు కొట్టేశాడు శ్రీనివాస్. బ్రో చిత్రం తర్వాత శ్రీనివాస్ ఫుల్ బిజి అయ్యారు. ఈ సినిమాలో శ్రీనివాస్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏ స్టార్ ప్రొడక్షన్స్, ఏబి ఇంటర్నేషనల్ ఫిలింస్, అనిక ప్రొడక్షన్లు సంయుక్తంగా ఈ దీన్ తననా చిత్రాన్ని హుస్సేన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నాయి. తొలి షాట్ను ప్రముఖ నటుడు అలీ, శ్రీనివాస్లపై చిత్రీకరించారు. ఈ షెడ్యూల్లో పదిరోజుల పాటు షూటింగ్ చేసుకుని ఇండియాకి తిరిగి వచ్చేస్తామని దర్శకుడు హుస్సేన్ తెలిపారు. త్వరలోనే మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను తెలియచేస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

## మార్చి 8న రికార్డు బ్రేక్



మహాశివరాత్రి సందర్భంగా పాన్ ఇండియా మూవీ రికార్డ్ బ్రేక్ ఘనంగా విడుదలవుతుంది. నిహార్ కపూర్, యాక్టర్ నాగార్జున, సత్య కృష్ణ, టి. ప్రసన్నకు మార్, రగ్ధా ఇఫ్తాకర్, సంజన, శాంతి తివారి, సోనియా, కాశీ విశ్వనాథ్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా మూవీ రికార్డ్ బ్రేక్. శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్ పై చదల వాడ పద్మావతిగారు నిర్మాతగా చదలవాడ శ్రీనివాసరావు గారు దర్శకునిగా ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. ఈ సినిమాకి కథ అంగిరెడ్డి శ్రీనివాస్ గారు అందించగా డిఓపిగా కంతేటి శంకర్ మరియు సాబు వర్గీస్ మ్యూజిక్ అందించారు. ఈ సినిమాకు వేసిన ప్రీమియర్ షోలకు మంచి స్పందన లభించగా ప్రేక్షకులు ముందుకు మార్చ్ 8 ని తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ : ఐదు సంవత్సరాల నుంచి కష్టపడి తయారు చేసిన మా సినిమా రికార్డ్ రేవు రిలీజ్ అవబోతోంది.

## ఆయ్ ఫస్ట్ లుక్ రిలీజ్



ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ 2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.9గా రూపొందుతోన్న చిత్రం ఆయ్. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్టైనర్ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. రీసెంట్గా టైటిల్ రివీల్కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవటమే కాకుండా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ను రాబట్టుకుంది. ఈ క్రమంలో మేకర్స్ ఆయ్ సినిమా ఫస్ట్ లుక్ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ను గమనిస్తే నార్నే నితిన్ తన స్నేహితులతో కనిపిస్తున్నారు. రాజ్ కుమార్ కసిరెడ్డి, అంకిత్ ఇందులో హీరో ఫ్రెండ్స్ పాత్రల్లో నటించారు. మరో వైపు పచ్చదనంతో కూడిన సరస్సుని కూడా చూపిస్తు న్నారు. అంటే ఈ చిత్రంలో ప్రకృతి కూడా ఓ ప్రముఖ పాత్రలో కనిపించనుందని తెలుస్తుంది. ఆయ్ అనే టైటిల్ను గమనిస్తే ఇది గోదావరి ప్రాంతవాసులు సాధారణంగా వాడే ఓ పదం. ఈ ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ను గమనిస్తుంటే అందమైన గోదావరి యొక్క నేపథ్యానికి వ్యతిరేకంగా ఆకర్షణీయమైన కథనాన్ని తెలియజేస్తోంది. ఈ ఆయ్ చిత్రాన్ని వేసవిలో విడుదల చేస్తామని నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. డ్రిజ్లింగ్ సమ్మర్ అంటూ రిలీజ్ విషయాన్ని ఫస్ట్ లుక్ పోస్టర్లోనూ తెలియజేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకోవటమే కాదు, మంచి సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను ఉంటుందని తెలియజేస్తోంది.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044